Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి:4 సంచిక:144
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

శనివారం 25, నవంబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## నాగజ్యోతి గెలిస్తే..ములుగుకు జ్యోతి



2లో..

# సుడిగాలి పర్యటనలతో రేవంత్ దూకుడు

- కెసిఆర్ లక్ష్యంగా విమర్శలకు పదను
- కెసిఆర్ వందనోటు కాదు..దొంగనోటు
- చిరుమర్తిని గెలిపిస్తే దొరగడీకి చేరిండు
- కోమటిరెడ్డి బ్రదర్స్‌కు దోఖా ఇచ్చిండు
- పత్యేక తెలంగాణలోనే కష్టాలు పెరిగాయి
- నకిరేకల్ ప్రచార సభలో ఘాటు విమర్శలు

**నల్లగొండ,నవంబర్27 :** పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల పక్షాన ప్రచారం చేపట్టారు. ఎక్కడికి వెళ్లినా కెసిఆర్ అవినీతిని టార్గెట్ చేస్తూ మాట్లాడుతున్నారు. కాళేశ్వరం పేరుతో లక్ష కోట్లు, హైదరాబాద్‌లో పది వేల ఎకరాలను సీఎం కేసీఆర్ దోచుకున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. శుక్రవారం నాడు రేవంత్ నకిరేకల్‌లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ..'ఎలక్షన్స్....కలెక్షన్స్... సెలక్షన్స్ పేరుతో కేసీఆర్ రాష్ట్రాన్ని దోచుకున్నారు. నకిరేకల్‌లో చిరుమర్తి లింగయ్యను నమ్మిన కార్యకర్తలను నట్టేట ముంచి పార్టీ ఫిరాయించి దొర గడీకి చేరిండు. పార్టీ పిరాయించిన 12మందిని అసెంబ్లీ గేటు తాకనివ్వొద్దన్నారు. చిరుమర్తి కోసం కోమటిరెడ్డి బ్రదర్స్ ఎంతగానో పాటుపడి గెలిపించారని, అలాంటి వాడు కాంగ్రెస్‌కు దోఖా చేశాడని అన్నారు. కోమటిరెడ్డికి పేరు వస్తుందని ఎస్ఎల్బీసీని పక్కన పెట్టారు. కేసీఆర్ దొంగనోటు లాంటివాడు. నల్గొండ గడ్డ కాంగ్రెస్ అడ్డా.. కేసీఆర్ దొంగనోటు లాంటివాడు. 30లక్షల మంది నిరుద్యోగులు హైదరాబాద్‌లో రోడ్లపై ఖాళీగా తిరుగుతున్నారు. వేముల వీరేశంను 40వేల మెజారిటీతో గెలిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. తెలంగాణ ఏర్పడిన తరువాత రెండు లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్నాయని టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి తెలిపారు. పదేళ్లు పాలించిన సిఎం కెసిఆర్ ఇంకా ఉద్యోగాలు ఇవ్వలేదని, ఏళ్లుగా నిరుద్యోగులు హైదరాబాద్ రోడ్లపై తిరుగుతున్నారని దుయ్యబట్టారు. ఉద్యోగాలు రావాలంటే నిరుద్యోగులే కార్యకర్తలు కావాలని పిలుపునిచ్చారు. నిరుద్యోగులు తల్చుకుంటే కాంగ్రెస్‌కు 50 లక్షల మెజార్టీ వస్తుందని జోస్యం చెప్పారు. సిఎం కెసిఆర్‌ను ఓడిస్తే ఏడాదిలోగా రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి పాలన కంటే కెసిఆర్ పాలనలో అన్యాయం ఎక్కువ జరిగిందన్నారు. పదేళ్లలో బిఆర్ఎస్ ఆరు లక్షల కోట్లు అప్పు చేసిందని రేవంత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. కెసిఆర్ వంద నోటు కాదని దొంగ నోటు అని చురకలంటించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎక్కడా కూడా బిఆర్ఎస్ రాదన్నారు. నల్లగొండ గడ్డా కాంగ్రెస్ పార్టీ అడ్డా అని ఆయన ప్రశంసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో ఎక్కడా చూసినా నల్లగొండ యువకులే కనిపిస్తారన్నారు. తాను, తన సోదరుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, వేముల వీరేశం.. త్రిమూర్తులు మాదిరిగా ఎవరికి ఏ ఆపద



వచ్చినా ఆదుకుంటామని ఎంపీ, నల్గొండ అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి హామీ ఇచ్చారు. అనాడు సోనియాగాంధీని ఎదురించి చిరుమర్తి లింగయ్యకు టికెట్ ఇప్పిస్తే.. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. నకిరేకల్ నియోజకవర్గంలో జరిగే ఎన్నికలు కేసీఆర్ వర్సెస్ కోమటిరెడ్డి బ్రదర్స్, వేముల వీరేశంగా పోల్చారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ లో నిర్వహించిన కాంగ్రెస్ ప్రజా భరోసా సభలో ఎంపీ, నల్గొండ మిగతా 3లో..

# సింగరేణిని ఆగం పట్టించిన కాంగ్రెస్



- డిపెండెంట్ ఉద్యోగాలకు ఎసరు పెట్టారు
- వెయ్యికోట్లను పంచిన ఘనత తమదే
- ప్రజాశీర్వాద సభల్లో సిఎం కెసిఆర్ వెల్లడి

**రామగుండం,నవంబర్27 :** దద్దమ్మ కాంగ్రెస్‌కు చేతగాక సింగరేణిని సమైక్య నేతల చేతుల్లో పెట్టారని సీఎం కేసీఆర్ విమర్శించారు. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సింగరేణి 134 ఏళ్ల కింద పుట్టిన మన సొంత కంపెనీ. నిజాం రాజు కాలంలో పుట్టిన కంపెనీ. మన సొంత ఆస్తి. ఈ కాంగ్రెస్ దద్దమ్మ నాయకులకు చేతగాక సమైక్య నాయకుల చేతిలో పెడితే కేంద్రం దగ్గర అప్పులు తెచ్చారు. రూ.600కోట్ల మారటోరియం సింగరేణి మీద ఉండేది. ఆ అప్పులు కట్టుడు చేతగాక మా వల్లకాదని చేతులెత్తేసి కేంద్రానికి 49శాతం వాటా పుట్టించారు. మన సింగరేణి వందశాతం మనకే ఉంటుండే. అలా లేకుండా చేసిందే కాంగ్రెస్' అంటూ విమర్శించారు. తెలంగాణను ఆంధ్రాలో కలిపిందే కాంగ్రెస్. గోదావరి ఒరుసుకుంటు పారే మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల్లో మంచినీళ్ల గోస, కరెంటు గోస. చేనేత కార్మికుల చనిపోవుడు. రైతులు ఆత్మహత్యలు చేసుకునుడు. కరెంటు ఇస్తే తెల్లందాక ఇంత. పొద్దందాక ఇంత. ఆడ పాములు కరిచి చనిపోవుడు. మిగతా 3లో..

# కెసిఆర్‌ను ఇంటికి పంపించాలి

- ఇక ఆయన సమయం అయిపోయింది
- పదేళ్లలో కెసిఆర్ తెలంగాణకు చేసిందేమీ లేదు
- వేలకోట్లను లూటీ చేసిన కెసిఆర్ కుటుంబం
- ఆర్మూర్ సభలో నిప్పులు చెరిగిన అమిత్ షా

**నిజామాబాద్,నవంబర్27 :** ముఖ్యమంత్రి కేసీఆర్ తన టేబుల్‌పైన ఎవరు ఎక్కువ డబ్బులు పెడితే వాళ్లను మంత్రి వర్గంలోకి చేర్చుకుంటున్నారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆరోపించారు. ఇక కేసీఆర్ టైం అయిపోయిందని.. ఆ అవినీతి కేసీఆర్‌ను అధికారం నుంచి దింపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. బీజేపీ ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత అవినీతిపరులు అందరినీ జైలుకు పంపే కార్యక్రమాన్ని బీజేపీ చేపట్టిందని అన్నారు. కేసీఆర్ అవినీతిపై విచారణ చేయించి ఆయన్ని జైలుకు పంపడం ఖాయమని అన్నారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో బీజేపీ నిర్వహించిన సకల జనుల విజయ సంకల్ప సభ బహిరంగ సభలో అమిత్ షా ప్రసంగించారు. ఈ పదేళ్ల కాలంలో



తెలంగాణలో కేసీఆర్ ఏ పనీ చేయలేదని విమర్శించారు. తెలంగాణలో కేసీఆర్ కారు స్టీరింగ్ ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ చేతిలో ఉందని విమర్శించారు. ఓవైసీకి, రజాకార్లకు భయపడి కేసీఆర్ తెలంగాణ విమోచన దినం జరపడం లేదని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే విమోచన మిగతా 3లో..

# నిరుద్యోగులు కష్టపడుతుంటే పేపర్ల లీక్

- ఉద్యోగాలు లేక యువత ఆత్మహత్యలు
- ఇంతకన్నా దారుణం ఉంటుందా
- కెసిఆర్ ప్రభుత్వం తీరుపై మండిపడ్డ ప్రియాంక

**మహబూబాబాబాద్,నవంబర్27 :** నిరుద్యోగులు కష్టపడి ఉద్యోగాల కోసం పరీక్ష రాస్తే పేపర్ లీకులు చేస్తున్నారని ప్రియాంక గాంధీ విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో యువత ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని, నిరుద్యోగుల ఆత్మహత్యలపై బీఆర్ఎస్ ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తోందని



ప్రియాంక గాంధీ మండిపడ్డారు.తొర్రూరు కాంగ్రెస్ విజయభేరీ సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. యువత ఆలోచనలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు ఉండాలని, 10 ఏళ్లలో యువతకు ఉద్యోగాలు దొరకలేదని అన్నారు. 'వీరులను కన్న భూమి తెలంగాణ. యశస్విని రెడ్డి కోడలా...బిడ్డా అని ఝాన్సీ రెడ్డిని అడిగాను. నా కూతురు లాంటి కోడలు అని ఝాన్సీ రెడ్డి చెప్పారు. ఇలాంటి మంచి కుటుంబం మీకోసం రావడం సంతోషం. ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు వాళ్ళు చేస్తున్నారు. ఎన్నికల సమయం, అందరం ఆలోచించాల్సిన సమయం. నాయకులు ఎలాంటి వారో ప్రజలు ఆలోచించాలి. 10 ఏళ్ల క్రితం రాష్ట్రం ఇచ్చాం. ఇక్కడ పరిపాలన ఎలా ఉందో మీకు తెలుసు. మీ త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ గురించి అందరం ఆలోచించాలి. ఈ రాష్ట్ర అభివృద్ధికి మీ ఓటు ఎంతో కీలకం. యువత ఆలోచనలకు తగ్గట్లుగా ప్రభుత్వాలు ఉండాలి. పదేళ్లలో యువతకు ఉద్యోగాలు దొరకలేదు. మిగతా 3లో..

# ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదు

- మన ఐదేళ్ల భవిష్యత్ అని గుర్తించాలి
- ఎల్లారెడ్డి ప్రచారంలో మంత్రి హరీష్ రావు

వివరాలు 2లో..



## ప్రజానాడి




## ఏకే-47 రైఫిళ్లు, 10 మ్యాగ్జిన్లు, ఇతర ఆయుధాలు సీజ్

**జమ్మూ,నవంబర్24 :** జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదుల నుంచి రెండు ఏకే-47 రైఫిళ్లు, 10 మ్యాగ్జిన్లు, ఇతర ఆయుధాలను భద్రతా దళా లు సీజ్ చేశాయి. రాజౌరీ జిల్లాలోని కాల్‌కోట్ లో ఉన్న బాజీమాల్ ఏరియాలో ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. రాజౌరీ ఎదురు కాల్పుల్లో మరణించిన అయిదు మంది ఆర్మీ సిబ్బందికి ఇవాళ పుష్ప నివాళి అర్పించారు. రోమియో ఫోర్స్ ప్రధానకార్యాలయంలో ఆ ఈవెంట్ జరిగింది. సీనియర్ ఆర్మీ ఆఫీసర్లు ఇవాళ నివాళి అర్పించారు.నార్తర్న్‌కమాండ్‌కు చెందిన కమాండింగ్ చీఫ్ జనరల్ ఆఫసర్ లెఫ్టినెంట్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక ప్రకటన చేశారు. భారత్‌లోకి చొరబడుతున్న ఉగ్రవాదుల్లో .. పాకిస్థాన్ మాజీ సైనికులు ఉన్నట్లు ఆయన తెలి పారు. మరో ఏడాదిలో జమ్మూకశ్మీర్ నుంచి ఉగ్రవాదాన్ని అంతం చేయనున్నట్లు ద్వివేది చెప్పారు

# తెలంగాణలో అభివృద్ధి సంక్షేమంలో టాప్

- పదేళ్లలో ముఖచిత్రమే మారేలా కార్యక్రమాలు
- ప్రగతినివేదికను విడుదల చేసిన మంత్రి కెటిఆర్



**హైదరాబాద్,నవంబర్27 :** ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు, కార్యక్రమాల సమాహారంగా రూపొందించిన 'ప్రగతి ప్రస్థానం? ఎట్లుండే తెలంగాణ ఎట్లైంది' పుస్తకాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ శుక్రవారం ఆవిష్కరించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అమలుచేసిన పథకాలు, కార్యక్రమాలు, విధానాల ఫలితాలు తెలంగాణలోని గడప గడపకూ చేరాయని కేటీఆర్ అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు యావత్ దేశానికి మార్గదర్శనంగా నిలిచి, సంక్షేమంలో స్వర్ణయుగాన్ని సృష్టించాయని అన్నారు. ఫలితంగానే తెలంగాణలో పేదరికం గణనీయంగా తగ్గినట్టు సాక్షాత్తు నీతి ఆయోగ్ నివేదిక స్పష్టం చేసిన విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ ప్రభుత్వ అద్భుత పనితీరును ఇలాంటి నివేదికలెన్నో తేల్చిచెప్పాయని అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 2014, 2018లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుంధుబి మోగించిందని, 2023లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లోనూ విజయం సాధించి, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ బాధ్యతలు చేపడతారని కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం పునరంకితమవుతామని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ప్రభుత్వం అమలుచేసిన పథకాలు ప్రజలకు చేరువైన తీరును గణాంకాలతో సహా తన సంపాదకత్వంలో 'ప్రగతి ప్రస్థానం' పుస్తకంగా వెలువరించిన సీనియర్ జర్నలిస్టు, సీఎం పీఆర్వో రమేష్ హజారీ కృషిని మంత్రి కేటీఆర్ ప్రత్యేకంగా అభినందించారు. తెలంగాణ నాడు ఎట్లుండే.. నేడు ఎంతగా అభివృద్ధి చెందింది అనే విషయాలను తెలుసుకోగోరే ప్రతీ ఒక్కరికీ ఈ పుస్తకం ఒక హ్యాండ్ నోట్‌గా ఉపయోగపడుతుందని కేటీఆర్ అన్నారు. మిగతా 3లో..

# సంక్షేమ ప్రభుత్వానికి మళ్లీ పట్టం కట్టండి ఎంఎల్‌సి కవిత



**నిజామాబాద్,నవంబర్24 :** వచ్చే ఐదేళ్లలో పేదల సొంతింటి కలను తాము నిజం చేస్తామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. నిజామాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ గుప్తా తరపున నాగారంలో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ 60 ఏళ్లు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ నిరుపేదలకు చేసింది ఏమీ లేదన్నారు. తెలంగాణ రాక ముందు ఈ నగరంలో దయనీయ పరిస్థితి ఉండేది. ఇప్పుడు అన్ని సౌకర్యాలు కల్పించాం. ఈ కాలనీని దత్తత తీసుకుని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. త్వరలో కొత్త రేషన్ కార్డులు ఇప్పిస్తామని చెప్పారు. బీఆర్ఎస్ కొత్త మ్యానిఫెస్టోలో ఉన్న అంశాలు పేదలకు ఎంతో ఉపయోగపడతాయి. కేసీఆర్ ఏది చెప్పినా అది చేసి చూపెడతారు. కాంగ్రెస్ పాలనలో కేవలం ఒక్కటే మైనారిటీ పాఠశాల ఉండేది. ఇప్పుడు జిల్లాలో 23 మైనార్టీ పాఠశాలలు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. మానవతా దృక్పథంతో పనిచేస్తున్న ప్రభుత్వాన్ని మరోసారి గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నాను. గడిచిన 10 ఏళ్లలో తెలంగాణలో ఎక్కడ కూడా మత ఘర్షణలు జరగలేదన్నారు. రానున్న ఐదేళ్లలో పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు చర్యలు తీసుకుంటాం. నిజామాబాద్ ఐటీ హబ్‌లో 3200 ఉద్యోగాలు కల్పించాం. రానున్న ప్రభుత్వంలో విద్య, వైద్యం మరింత మెరుగు పరుస్తాం.

## గిరిజనేతరులకు గిరిజనుల భూ బదిలీ

### నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్న ఒడిషా ప్రభుత్వం

**భువనేశ్వర్,నవంబర్27 :** గిరిజనుల భూములను గిరిజనేతరులకు బదిలీ చేసేందుకు అనుమతించే నిర్ణయాన్ని నవీన్ పట్నాయక్ ప్రభుత్వం వెనక్కు తీసుకుంది. ఈ మేరకు రెవెన్యూ మరియు విపత్తు నిర్వహణ మంత్రి సుదాము మరాండి శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. ఈ అంశంపై ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ (టిఎసి) మరింత చర్చ జరపాలని సిఫారసు చేసినట్లు తెలిపారు. టిఎసి సిఫారసు ప్రకారం నవీన్ పట్నాయక్ ప్రభుత్వం ఈ నెల 14న ఒడిస్సా షెడ్యూల్డ్ ఎరియాస్ ట్రాన్స్‌ఫర్ ఆఫ్ ఇమ్మూవబుల్ ప్రోపర్టీ (ఒఎస్ఎటిఐపి) రెగ్యులేషన్, 1956ని సవరించేందుకు అనుమతించిన సంగతి తెలిసిందే. పది రోజుల వ్యవధిలో నవీన్ పట్నాయక్ ప్రభుత్వం తన సొంత నిర్ణయాన్ని రెండు సార్లు వెనక్కు తీసుకోవడం అసాధారణం కావడం గమనార్హం. నవంబర్ 14న రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయం తర్వాత .. ఒఎస్ఎటిఐపిని సవరించే ప్రతిపాదనను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు మరాండి ఎక్స్ (ట్విటర్)లో పేర్కొన్నారు.గిరిజనులకు వ్యవసాయం, నివాస గృహాల నిర్మాణం, పిల్లల ఉన్నత చదువుల కోసం మాత్రమే బ్యాంకు రుణాలు పొందేందుకు సడలింపు ఇవ్వాలని మాత్రమే టిఎసి డిమాండ్ చేసినట్లు ప్రతిపక్షాలు వాదిస్తున్నాయి. అయితే టిఎసి సిఫారసుకు విరుద్ధంగా షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని భూములను గిరిజనేతరులకు బదిలీ చేయాలని ప్రభుత్వం ఆమోదించిందని మండిపడుతున్నాయి.

## ఎన్నికలంటేే ఓట్ల పండుగ కాదు

### మన ఐదేళ్ల భవిష్యత్ అని గుర్తించాలి

### ఎల్లారెడ్డి ప్రచారంలో మంత్రి హరీష్ రావు



**కామారెడ్డి,నవంబర్27 :** ఎన్నికలంటే ఓట్ల పండుగ కాదు ఐదేళ్ల భవిష్యత్తు అని గుర్తించాలని మంత్రి హరీష్ రావు అన్నారు. అమెరికా నుంచి వచ్చిన వాళ్లు నాయకులను డబ్బు సంచులతో కొనాలని చూస్తున్నారని అన్నారు.కానీ ఎల్లారెడ్డి ప్రజలను కొనలేరని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎల్లారెడ్డి బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సురేందర్‌కు మద్దతుగా ఎల్లారెడ్డిలో నిర్వహించిన రోడ్ షోలో పాల్గొని మాట్లాడారు. కర్ణాటకలో కాంగ్రెస్ ఐదు గ్యారంటీలు అని చెప్పి నట్టేట ముంచింది. ఎవరికైనా అనుమానం ఉంటే కర్ణాటక సరిహద్దు దగ్గరే ఉంది కాబట్టి స్వయంగా వెళ్లి తెలుసుకోవచ్చన్నారు. గత బీజేపీ పాలనలో 9 గంటల కరెంట్ ఇస్తే కాంగ్రెస్ వచ్చిన తర్వాత 4, 5 గంటలు మాత్రమే ఇస్తుంది. తమ పరిస్థితి పెనం మీది నుంచి పొయ్యిలో పడ్డట్టయిందని అక్కడి రైతులు చెప్తున్నరు. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి 3 గంటలు కరెంట్ చాలు అంటున్నడు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ 5 గంటలు చాలు అంటున్నడు. 24 గంటల కరెంట్ ఇచ్చే కేసీఆర్ ఉండగా కాంగ్రెస్ ని నమ్మి మోసపోదామా గతంలో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉచిత కరెంట్ అని చెప్పి ఉత్తుత్తి కరెంట్ చేసింది నిజం కాదా అన్నారు. రాత్రి పూట కరెంట్ ఇస్తే పాములు, తేళ్లు కరిచి, కరెంట్ షాకులు కొట్టి రైతులు చనిపోయింది వాస్తవం కాదా కరెంట్ కావాలా కాంగ్రెస్ కావాలా? కరెంట్ కావాలంటే కారుకే గుద్దాలన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు దేవుడెరుగు కానీ ఆర్నెల్లకు ఒక సీఎం మారుడు మాత్రం పక్కా అని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలన్నారు.

## మైనార్టీల సంక్షేమమే బిఆర్ఎస్ లక్ష్యం

### పాలమూరు ప్రచారంలో హోంమంత్రి మహ్మూద్ అలీ



**మహబూబ్ నగర్, (నవంబర్27):** నిత్యం తన నియోజకవర్గం అభివృద్ధి కోసమే పరితపించే మహబూబ్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి శ్రీనివాస్ గౌడ్‌కు మరొకసారి అవకాశం ఇవ్వండి. ఆశీర్వదించి మరోసారి అసెంబ్లీకి పంపండి. అభివృద్ధిని కొనసాగించడంతోపాటు మీకు ఇప్పటిలాగే ఎప్పటికీ ఆపదలో అండగా ఉంటాడని హోం మంత్రి మహమూద్ అలీ అన్నారు. మైనార్టీల సంక్షేమం బీఆర్ఎస్ వల్లే సాధ్యమని ఆయన అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని షాసాబ్ గుట్ట, మోటర్ లైన్ మసీదుల వద్ద నమాజ్ అనంతరం మంత్రులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. షాసాబ్ గుట్ట దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మైనారిటీ సోదరులకు చేసిన అభివృద్ధిని వివరించారు. సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీల అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చేపట్టిందన్నారు. మహబూబ్ నగర్ అంటేనే భిన్నత్వంలో ఏకత్వానికి, మతసామరస్యాలకు నిలయంగా మార్చామన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటి హజ్ హౌస్ మహబూబ్ నగర్ లో నిర్మించామని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సయ్యద్ ఇబ్రహీం, మార్కెట్ కమిటీ చైర్మన్ రెహమాన్, మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ షబ్బీర్, మైనార్టీ నాయకులు జావేద్ బేగ్ తదితరులు ఉన్నారు.

## బిసిలకు ఆర్థిక, సామాజిక సమానత్వం కావాలి

### రౌటండ్ టేబుల్ సమావేశంలో యనమల

**విశాఖపట్నం,నవంబర్27 :** బీసీలకు ఆర్థిక, సాంఘిక సమానత్వం కావాలి. రావాలని మాజీ మంత్రి, టిడిపి నేత యనమల రామకృష్ణుడు అన్నారు. అప్పుడే వారికి న్యాయం జరగుతుందని బీసీ రౌండ్ టేబుల్ సమావేశంలో టీడీపీ సీనియర్ నేత యనమల రామ కృష్ణుడు అన్నారు. ఈ సందర్భంగా వైసీపీ సర్కారుపై విమర్శలు గుప్పించారు. 'ఉత్తరాంధ్రలో ఎక్కువ మంది బీసీలు ఉన్నారు. వారి సమస్యలపై చర్చించాం. 139 కులాలు ఉన్నాయి. చాలా కులాలు వృత్తి మీద ఆధారపడినవే ఉన్నాయి. ప్రతి కులానికి సమస్యలు ఉన్నాయి. ఆర్థిక, సాంఘిక సమానత్వం బీసీలకు కావాలి. రావాలి. బీసీలకు పొలిటికల్ ఎన్పవర్మెంట్ కావాలి. బీసీల్లో ఐక్యత అవసరం. బీసీలకు పొలిటికల్ రిజర్వేషన్ ఉండాలి. చట్ట సభలో రిజర్వేషన్లు కావాలి. బీసీ జనగణన జరగాలి. టీడీపీ అధికారంలో వచ్చిన వెంటనే సెన్సెస్ నిర్వహిస్తాం. ఆర్థిక వ్యవస్థ సంక్షోభంలో ఉంటే...ప్రజలకే నష్టం. వచ్చే బడ్జెట్‌లో బీసీలకు ఎక్కువ కేటాయింపులు ఉండడానికే బీసీ రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించాం. విశాఖకు రాజధాని తెస్తున్నామని చెప్పి.. వైజాగ్ లో భూములు దోచేస్తున్నారని యనమల ఆరోపించారు.

## కాంగ్రెస్‌లో చేరిన అలంపూర్ ఎమ్మెల్యే అబ్రహాం

**హైదరాబాద్,నవంబర్27 :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ ఎమ్మెల్యే డాక్టర్ అబ్రహం కాంగ్రెస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే టిక్కెట్ ను మొదట ఆయనకే ఖరారు చేశారు. కానీ చివరి క్షణంలో విజయుడు అనే నేతకు బీఫాం ఇచ్చారు. దాంతో అబ్రహాం అసంతృప్తికి గురయ్యారు. ఇప్పుడు టీ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరి అధికార బీఆర్ఎస్‌కు షాకిచ్చారు. ఇటీవలే పార్టీలో చేరి ఎమ్మెల్సీగా ఎంపికైన చల్ల వెంకట్రామిరెడ్డి ఆలంపూర్ లో అబ్రహాంకు టిక్కెట్ వద్దని పట్టుబట్టారు. తన ఆధిపత్యాన్ని చాటేందుకు డాక్టర్ అబ్రహంకు బి ఫామ్ దక్కకుండా చేయడమే కాకుండా.. ఆయన వ్యక్తిగత సహాయకునిగా ఉండే విజయుడికి టికెట్ దక్కించుకున్నారు. దీంతో అబ్రహం తీవ్ర నిరాశకు గురయ్యారు. నామినేషన్‌కు ఒకరోజు ముందు విజయుడికి టికెట్ ప్రకటించడంతో అప్పటికే నియోజకవర్గం వ్యాప్తంగా ఎన్నికల ప్రచారం చేసిన అబ్రహం నిరాశకు గురయ్యారు. మౌనంగా ఉండడం తప్ప రాజకీయంగా నిర్ణయాలు తీసుకోలేని పరిస్థితిలో ఉన్నాను అంటూ ప్రకటించి సంచలనం సృష్టించారు. అప్పటినుండి మౌనంగా ఉన్న అబ్రహం ఇటీవల అలంపూర్‌లో నిర్వహించిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు వెళ్ళలేదు. రిజర్వు నియోజకవర్గంలో పెత్తందార్ల ఆధిపత్యం ఏమిటి అని అధిష్టానానికి విజ్ఞప్తి చేసిన ప్రయోజనం లేకపోవడంతో ఆయన తన అనుచరులతో వరుసగా సమాజంలో చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అబ్రహంకు కాకుంటే టికెట్టు తన కుమారునికి ఇవ్వాలని కోరిన కేంద్రంలో రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఉన్న మంద జగన్నాథం డిమాండ్‌ను కూడా అధిష్టానం పరిగణలోకి తీసుకోలేదు. మంద జగన్నాథం కూడా కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. చల్లా వెంకట్రామిరెడ్డి తీరు , అధిష్టానం నిర్ణయంతో విసుగు ఎత్తిన పలువురు ముఖ్యమైన ప్రజాప్రతినిధులు, నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# గిరిజనేతరులకూ పోడు పట్టాలు

- ములుగు ప్రచారంలో కెసిఆర్ హామీ
- మేడారం జాతరను అద్భుతంగా నిర్వహిస్తున్నాం
- ములుగును జిల్లాను చేసాం
- ప్రజాశీర్వాద సభలో సిఎం కెసిఆర్ వెల్లడి



**ములుగు,నవంబర్27 :** గిరిజనేతలకు సైతం పోడు భూముల పట్టాలు ఇప్పిస్తామని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. ములుగు నియోజకవర్గంలో బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో పాల్గొన్నారు. ఇక్కడి అభ్యర్థి బడే నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'సమ్మక్క సారక్క తల్లులు ఉండే ఈ నేలకు వందనం చేస్తున్నాను. అమ్మా సమ్మక్క తల్లి, సారక్క తల్లి మా తెలంగాణ మాకు వచ్చేటట్టు చూడాలంటూ ఆ తల్లులకు అనేకసార్లు బంగారం ఇచ్చాను. అంతకు ముందు మన జాతరకు ఆదరణ లేకుండే. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత ప్రతి సంవత్సరం రూ.80కోట్ల నుంచిరూ.100కోట్లు ఖర్చుపెట్టుకుంటూ రాష్ట్రస్థాయిలో బ్రహ్మాండంగా నిర్వహించుకుంటున్నాం. ఇంకా దాన్ని అభివృద్ధి చేయాల్సి ఉంది. జాతరకు వచ్చే రోడ్లు సైతం సరిగా లేకుండే. ఒకసారి జాతరకు నేనే వస్తే ట్రాఫిక్ జామ్‌లో రాత్రంతా ఇరుక్కుపోయిన. ఆ తర్వాత మూడు నాలుగు రోడ్లు చేసుకున్న తర్వాత ఇప్పుడు కొద్దిగా మేలుగా పరిస్థితులు కనిపిస్తున్నయ్. ఇంకా అభివృద్ధి చేసుకునే ప్రయత్నం చేద్దాం' అన్నారు. ములుగు నియోజకవర్గంలో పోడు భూముల సమస్య ఉండేది. 48,161 ఎకరాల పోడు భూములు పంపిణీ చేశాం. భూములు పంపిణీ చేయడంతో పాటు కేసులను ఎత్తివేశారు. రైతుబంధు పెట్టడంతో పాటు బీమా చేయించాం. గిరిజన ప్రాంతాల్లో త్రీ ఫేజ్ కరెంటు కనెక్షన్ లేకుండనో.. ఆ కనెక్షన్లు ముమ్మరంగా ఇస్తున్నరు. ఇలా పోడు భూముల సమస్య ఇంచుమించు చేసుకున్నాం. కొందరు గిరిజనులు కానివారికి కూడా పోడు భూములు ఉన్నయ్. వాళ్ల సమస్య పరిష్కరిం చాలని కోరుతున్నారు. అది కేంద్రం చేతుల్లో ఉంది. నేను మీకు మాట ఇస్తున్నా. తప్పకుండా ఎన్నికల తర్వాత గిరిజనేతర పోడుభూముల రైతులకు సైతం పట్టాలు ఇప్పిస్తాం' అన్నారు. పోయిన ఎలక్షన్లలో ములుగు వచ్చి మాట్లాడాను. మీరందరూ అప్పుడు ములుగు జిల్లా కావాలని కోరారు. నేను మాట ఇచ్చాను. ఇక్కడ పార్టీ ఎమ్మెల్యేలను ఓడగొట్టారు. అయినా నేను మాట తప్పలేదు. నేను మీ మీద అలగలేదు. ఆ రోజు అన్న మాటను నిలబెట్టుకున్నా. మీకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలి కదా? ములుగు నాది కదా? తెలంగాణలో ఏ ఊరైనా, ఏ పల్లె అయినా బాగుపడితే కేసీఆర్‌కు గౌరవమే కదా? తెలంగాణ తెచ్చింది ఎందుకు ? తెలంగాణ నవ్వేటోని ముందు జారిపడొద్దు కదా? ప్రజల కోరిక నెరవేరాలని చెప్పి ఇచ్చిన మాట ప్రకారం.. తప్పకుండా వందశాతం ములుగు జిల్లాను చేశాం. మీ దగ్గరికి ఇవాళ ఆఫీసులు వచ్చాయ్. జీవితంలో ఎన్నడైనా అనుకున్నామా ములుగుకు మెడికల్ కాలేజీ వస్తుంది. ములుగు మెడికల్ అంటే 400 పడకల ఆసుపత్రి వస్తుంది. దాంతో నర్సింగ్ కాలేజీ వస్తది. పారామెడికల్ కాలేజీ కోర్సులు వస్తయ్. బ్రహ్మాండంగా వైద్య సదుపాయాలు వస్తయ్. పోయినసారి వరదలు వచ్చినయ్. ఆ సమయంలో రామన్నపేట ప్రాంతం అంతా వచ్చి నేను తిరిగారు. ఇక్కడ డయాలసిస్ సెంటర్ లేదని నాకు అప్పుడు చెప్పారు. వెంటనే హెల్త్ మినిస్టర్‌కు చెప్పి ఏటూరునాగారం ఓ డయాలసిస్ కేంద్రం పెట్టించాం. ఇప్పుడు ఆ సదుపాయం వచ్చిందని అన్నారు.

## నాగజ్యోతి గెలిస్తే..ములుగుకు జ్యోతి

- నియోజకవర్గాన్ని పట్టించుకోని సీతక్క
- కాంగ్రెస్ పార్టీకి అభివృద్ధి గిట్టదు
- ములుగు సభలో సిఎం కెసిఆర్ విమర్శలు



**ములుగు,నవంబర్27 :** బీఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా వెలుగుతుందని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు అన్నారు. స్థానిక ఎమ్మెల్యే సీతక్క ఏనాడు అభివృద్ధి గురించి పట్టించుకోలేదని పరోక్ష విమర్శలు గుప్పించారు. ములుగు నియోజకవర్గంలో శుక్రవారం జరిగిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'ఇక్కడ కొన్ని పనులు కావాల్సి ఉన్నది. ఎమ్మెల్యేగా నువ్వు ఏ పార్టీలోనైనా ఉండొచ్చు గాక. తప్పకుండా ముఖ్యమంత్రిని కలవాలి. గవర్నమెంట్‌లో ఉన్నవాళ్లను కలవాలి, మాట్లాడాలి. మీ ఎమ్మెల్యే ఎన్నడూ రాదు. ఏం అడగదు. మాకు తోచినవి.. తెలిసినవి.. మా పార్టీవాళ్లు చెప్పిన పనులు చేసుడే తప్ప ఆమె వచ్చి ఎన్నడూ అడుగదు. ఏం చేస్రు మీరు అంటే.. ఏం చేయలేదు మీ కాంగ్రెస్ పాలనలో మంచినీరు ఇచ్చారా? కాంగ్రెస్ పాలనలో కరెంటు ఇచ్చారా? రైతుబంధు ఇచ్చారా? మరి ఇవాళ ఇవన్నీ మేం ఇచ్చాం కదా? మీ కాంగ్రెస్ కాలంలో పోడు భూములు పంచారా? ఇవాళ మేం పంచినం కదా? మరి ఏం చేశారంటే..? నేను చెప్పేదంటే ఈ వాదులాటలు కాదు. జరగాల్సింది ప్రజల క్షేమం' అన్నారు.ఇది ముఖ్యంగా గిరిజన ప్రాంతం. ముఖ్యంగా సమస్యలు ఎక్కువగా ఉంటయ్. రోడ్లు, ఇరిగేషన్ అన్నీ చేసిపెడుతానని వాగ్దానం చేస్తున్నా. బడే నాగజ్యోతి చరిత్ర మీకు తెలుసు. కాంగ్రెస్ రాజ్యం వస్తే ఇందిరమ్మ రాజ్యం తెస్తరట. ఇందిరమ్మ రాజ్యంలో ఏం మంచిగుండె. ఎన్‌కౌంటర్లు, కాల్చి చంపుడు.. ఎమర్జెన్సీపెట్టి జైళ్లలో వేసుడే ఉండెకదా? ఓ బానిస బతుకుల్లా ఉండే. అటువంటి దుర్మార్గమైన ఇందిరమ్మ రాజ్యం ఉన్నప్పుడే బడే నాగజ్యోతి తండ్రి ఉద్యమాల్లో పోయి అమరుడైండు. ప్రజల కోసం ప్రాణాలు ఇచ్చిండు. ఆయన స్వార్థం కోసం కాలేదు. ప్రజల పక్షాన కొట్లాడేందుకు వెళ్లి బలయ్యారు. అలాంటి వ్యక్తి బిడ్డ నాగజ్యోతి. తల్లిలేదు తండ్రి లేదు.. ములుగు ప్రజలు నా తల్లిదండ్రులని చెప్పింది. నేను మీ అందరినీ కోరుతున్నా. ఆమె కష్టపడి చదువుకున్నది. ఉన్నత విద్యావంతురాలుగా ఎదిగింది. సర్పంచ్‌గా పని చేసి ఇవాళ జిల్లా పరిషత్ చైర్మన్ హోదాకు వచ్చింది' అన్నారు. నేను మీ అందరినీ కోరేది.. నాగజ్యోతి ఎమ్మెల్యే అయితే ములుగు ఓ జ్యోతిలా గ్యారంటీగా వెలుగుతుంది. నాగజ్యోతిని గెలిపిస్తే నేను ఇక్కడే రెండురోజులు క్యాంప్‌లో ఉంటాను. నేను స్వయంగా మీతోని మాట్లాడుతాను. ఎక్కడ ఏం అవసరాలున్నయో వందశాతం చేసే బాధ్యత నాది అని మనవి చేస్తున్నా. కాంగ్రెస్ పార్టీ వాళ్లు గెలిచేది లేదు సచ్చేది లేదు. ఇవాళ నేను తిరిగేది 80వ నియోజకవర్గం కావొచ్చు. ఇంకో 20 తిరిగితే అయిపోతది. ఏం గాలి లేదు.. తుస్సుమన్నది. ఎక్కడా ఏం లేదు. అది వచ్చేది లేదు. సచ్చేది లేదు. లాస్ట్ టైమ్ గెలిపించకుంటే నేను మీ మీద అలుగలేదు. కానీ, ఇప్పుడుమాత్రం పంచాయితీ పెట్టుకుంటా. ములుగు అభివృద్ధి కావాలంటే గవర్నమెంట్ ఉండే పార్టీ గెలిస్తేనే మంచి లాభం జరుగుతుంది. పనులు ఎక్కువ జరుగతయ్. ఆ అమ్మాయి ఇక్కడే పుట్టింది.. ఇక్కడే పెరిగింది. కుటుంబ త్యాగాలు మీకు తెలుసు. అందరూ బడే నాగజ్యోతిని దీవించండి. మీకు కావాల్సిన పనులన్నీ చేసినపెడుతాను' అని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు.

## బర్రెలక్కకు భద్రత కల్పించండి

### అధికారులకు హైకోర్టు ఆదేశాలు



**హైదరాబాద్,నవంబర్27 :** కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీషకు భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. తనకు భద్రత కావాలంటూ బర్రెలక్క హైకోర్టును ఆశ్రయించగా.. శుక్రవారం మధ్యాహ్నం విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఎన్నికలు పూర్తయ్యే వరకు బర్రెలక్కకు భద్రత కల్పించాలని ఆదేశించింది. బర్రెలక్క నిర్వహించే పబ్లిక్ మీటింగ్‌లకు భద్రత కల్పించాలని పేర్కొంది. ఈ సందర్భంగా ఈసీకి, పోలీసులకు కోర్టు పలు సూచనలు చేసింది. గుర్తింపు ఉన్న పార్టీలకే భద్రత ఇస్తే సరిపోదని... థ్రెట్ ఉందని అభ్యర్థించే అభ్యర్థులకు సెక్యూరిటీ కల్పించాలని సూచించింది. అభ్యర్థుల భద్రత బాధ్యత ఎన్నికల కమిషన్ దే అని స్పష్టం చేసింది. పోలీసులు కేవలం కార్లు చెక్ చేస్తాం అంటే కుదరదని పేర్కొంది. బర్రెలక్కకు ఒక గన్‌మెన్‌తో భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశించింది. అయితే బర్రెలక్కకు 2 ప్లస్ 2 భద్రత కేటాయించాలని పిటిషనర్ కోరిన విషయం తెలిసిందే. కానీ హైకోర్టు బర్రెలక్కకు ఒక గన్‌మెన్‌తో భద్రత కల్పించాలని ఆదేశించింది.

## బిజెపి అధికారంలోకి వస్తే రైతుబంధు 24 వేలు

- కరీంనగర్ అభ్యర్థి బండి సంజయ్ ప్రకటన



**కరీంనగర్,నవంబర్27 :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్లను ప్రసన్న చేసుకునేందుకు అన్ని రాజకీయ పార్టీలు రకరకాల హామీలు ఇస్తుంటారు. అందులో రైతులకు సంబంధించిన హామీలపై తెలంగాణ రాజకీయ పార్టీలు ప్రత్యేక దృష్టి పెట్టాయి . ఇప్పటికే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ రైతుబంధు కింద ఎకరానికి పది వేలు నగదు సాయం ఇస్తుండగా.. మిగతా పార్టీలు ఆ డబ్బును మరింత ఎక్కువ ఇస్తామని హామీలు ఇస్తూ.. రైతులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. అందులో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ రైతుభరోసా పేరుతో 15 వేల పెట్టుబడి సాయం అందిస్తామని హామీ ఇవ్వగా.. బీఆర్ఎస్ పార్టీ 16 వేలకు పెంచుతున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే.. బీజేపీ మాత్రం ఆ పెట్టుబడి సాయాన్ని ఎకరానికి ఏకంగా 24 వేలు ఇస్తామని ప్రకటిస్తోంది. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి సంజయ్ ఈ ప్రకటన చేశారు. రైతులకు కేసీఆర్ చేసే ఆర్థిక సాయం కేవలం రూ.10 వేలు మాత్రమేనని.. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఎకరానికి రూ.24 వేలు అందిస్తామని బండి సంజయ్ ప్రకటించారు. దీన్ని బట్టి రైతు పక్షపాతి ఎవరో ఆలోచించి ఓటేయాలని కోరారు. అంతేకాదు.. బీజేపీ అధికారంలోకి వస్తే వరి కనీస మద్దతు ధర రూ.3100 చేస్తామని కూడా చెప్పుకొచ్చారు బండి సంజయ్. ఇక మహిళలకు ఉచితంగా 4 గ్యాస్ సిలిండర్లు కూడా అందిస్తామని వివరించారు. కరీంనగర్‌లో కట్టిన ఐటీ టవర్‌లో తొండలు గుడ్లు పెడుతున్నాయంటూ బండి సంజయ్ ఎద్దేవా చేశారు. ఇప్పటివరకు ఒక్క కొత్త కంపెనీని కూడా తీసుకురాలేదంటూ గంగుల కమలాకర్ మీద తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. కరీంనగర్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులది భూకబ్జాల చరిత్ర అని.. ఎన్నికలు అయిపోగానే ఆ రెండు పార్టీలు ఒక్కటై కేసులు సెటిల్ చేసుకుంటారంటూ ఆరోపించారు. తనది ప్రజల పక్షాన పోరాడిన చరిత్ర అంటూ బండి సంజయ్ చెప్పుకొచ్చారు. ఆస్తులు సంపాదించినట్లు గంగుల చేసిన ఆరోపణలను బండి సజంయ్ ఖండించారు. ఒకవేళ తాను ఆస్తులు కూడబెట్టినట్టు రుజువు చేస్తే.. వాటన్నింటినీ ప్రజలకు రాసిస్తానని చెప్పుకొచ్చారు. ప్రవాస భారతీయుల కోసం బీజేపీ పోరాడుతోందని చెప్పుకొచ్చారు. బీజేపీకి ఓటేసి.. తనను గెలిపించాలని కరీనంగర్‌లో బండి సంజయ్ ప్రచారం నిర్వహించారు.

## ఉద్యోగికి ఇంటివద్దే ఓటు హక్కు కల్పించాలి

### సిఇవో వికాస్ రాజ్‌ను కోరిన కాంగ్రెస్

**హైదరాబాద్,నవంబర్27 :** పోస్టల్ బ్యాలెట్లల్లో నిర్లక్ష్యం తొలగించి, ప్రతి ఉద్యోగికి ఇంటి దగ్గర లేదా పంపిణీ కేంద్రం దగ్గర ఓటు వేసే అవకాశం కల్పించాలని కాంగ్రెస్ నేత విజ్ఞప్తి చేశారు.సీఈఓ వికాస్ రాజ్ ను కాంగ్రెస్ అధికార ప్రతినిధి హర్షవర్ధన్‌రెడ్డి కలిశారు. ఈ మేరకు పలు విషయాలను ఆయన దృష్టికి తెచ్చారు. ఎన్నికల అధికారులు కేవలం ఆయా జిల్లాలోని నియోజకవర్గాలల్లో మాత్రమే ఓట్లు కలిగి ఉన్న సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్స్ సరఫరా చేస్తున్నారని హర్షవర్ధన్‌రెడ్డి తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజుల్లో ఓటు హక్కును కోల్పోవడం సమంజసం కాదని.. ఇది ఓటు హక్కును హరించడమే అవుతుందని హర్షవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు.

# తెలంగాణలో కుటుంబ పాలనకు చరమగీతం

### బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయం

### మేడ్చెల్ ప్రచారంలో మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**హైదరాబాద్,నవంబర్27 :** ఈసారి తెలంగాణలో బీజేపీ జెండా ఎగరవేసి బీజేపీ ప్రభుత్వాన్ని నెలకొల్పుతామని కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తెలిపారు. 10 సంవత్సరాల నుంచి తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రజలకు అనేక హామీలు ఇచ్చి ఏ ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. 27 సంవత్సరాలుగా గుజరాత్ ను దేశంలోనే ఒక మాడల్ గా అభివృద్ధి చేశామని, ఇక్కడ ఎందుకు అభివృద్ధి చెందలేదని కేసీఆర్ ను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం, కేసీఆర్ కుటుంబం అవినీతిలో కూరుకు పోయిందని అన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే కుటుంబ పాలనకు వ్యతిరేకంగా పనిచేస్తుందని చెప్పారు. కీసర మండలం రాంపల్లిలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల్లో బాగంగా బీజేపీ పార్టీ తలపెట్టిన సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా రాజ్ నాథ్ సింగ్ హాజరయ్యారు. ఆయనతో పాటు మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ జిల్లా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు హాజరయ్యారు. ఈ సకల జనుల విజయ సంకల్ప సభకు ముఖ్య అతిథిగా హాజరైన రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి నుండి, మోదీ వరకు బీజేపీ ప్రభుత్వాలు నాయకులపై ఏ ఒక్క అవినీతి మచ్చ లేదని అన్నారు. కుటుంబానికి ఒక్క ఉద్యోగం ఇస్తానని చెప్పిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తామని మోసం చేసి పేపర్ లీకేజీలు చేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితులకు మూడు ఎకరాలు భూమి ఇస్తామని ఏ ఒక్క దళితునికి ఇవ్వలేదన్నారు. 10 లక్షల దళితబంధు ఎవరికీ ఇవ్వలేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అవినీతి ఉందని బీజేపీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన వారిని జైలుకు పంపిస్తామని రాజ్ నాథ్ సింగ్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మేడ్చల్ నియోజకవర్గంలో సైలెంట్ ఓటింగ్ జరుగుతుందని, తాను చేసిన సేవలు తనను అత్యధిక మెజారిటీతో గెలిపిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు ఒక్కటేనన్నారు. మంత్రి మల్లారెడ్డి కబ్జాలకు అంతేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఉగ్రవాదులకు అడ్డగా రాజేంద్రనగర్

### రోడ్డుషోలో అమిత్ షా ఆరోపణలు



**హైదరాబాద్,నవంబర్27 :** తెలంగాణ ఎన్నికల ప్రచారంలో భాగంగా హోం మంత్రి అమిత్ షా శుక్రవారం పలు ప్రాంతాల్లో ప్రచారం చేపట్టారు. నగరంలో భారీ రోడ్డు షో నిర్వహించారు. రాజేంద్రనగర్ రోడ్ షోలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రోడ్ షోలో అమిత్ షా మాట్లాడుతూ.. రాజేంద్రనగర్ ఉగ్రవాదులకు అడ్డాగా మారింది. ఏదొ కాలంలో రాజేంద్రనగర్‌లో ముగ్గురు ఉగ్రవాదులను ఎన్ఐఏ అదుపులోకి తీసుకుంది. ఎంఐఎం సాయంతోనే ఉగ్రవాదులు తల దాచుకుంటున్నారు. బీజేపీ అధికారంలోకి వచ్చాక ఉగ్రవాదులను కూకటి వేళ్లతో పెకిలిస్తాం. ఎంఐఎం, బీఆర్ఎస్, కాంగ్రెస్ వేర్వేరు కాదు. ఎస్సీ వర్గీకరణ 2024 తప్పకుండా చేస్తాం అని అమిత్ షా స్పష్టం చేశారు.

## పార్టీ లైన్ దాటితే పువ్వాడను కూడా వెలివేస్తాం

### ఖమ్మంలో నారాయణ సంచలన ప్రకటన



**ఖమ్మంబాద్,నవంబర్27 :** కాంగ్రెస్ - సీపీఐ పొత్తు ధర్మం ప్రకారం ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావుకు తమ పార్టీ నేతలు మద్దతుగా ఉండాలని.. మద్దతుగా ఉండని నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తామని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ సంచలన వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా జనరల్ బాడీ మీటింగ్‌లో పువ్వాడ నాగేశ్వరరావు పై ఆగ్రహం వ్యక్తం చేశారు. కొడుకు కోసం పార్టీ విధానాలు పక్కన పెడితే ఊరుకునేది లేదన్నారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ...పువ్వాడ నాగేశ్వరరావు అయినా పొత్తు ధర్మం పాటించకపోతే సస్పెండ్ చేస్తాం అని నారాయణ తేల్చిచెప్పారు. నారాయణ వ్యాఖ్యలతో సీపీఐలో తీవ్ర చర్చ జరుగుతోంది. అయితే ఖమ్మం బీఆర్ఎస్ అభ్యర్థిగా పువ్వాడ నాగేశ్వరరావు తనయుడు మంత్రి అజయ్ కుమార్ బరిలో ఉండడంతో ఈ వ్యాఖ్యలు చేసినట్లు చర్చించుకుంటున్నారు.

## పదేళ్లలో ఎంతగానో అభివృద్ధి

### ఆటోయూనియన్ నేతలతో కెటిఆర్ భేటీ



**హైదరాబాద్,నవంబర్27 :** తెలంగాణభవన్‌లో ఆటో యూనియర్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 2014 నుంచి తెలంగాణలో మార్పు వచ్చిందా లేదా? అని ప్రశ్నించారు. అప్పుడున్న భూమి ధరలు ఇప్పుడున్న భూమి ధరలు ఒక్కసారి గమనించాలన్నారు. రైతులకు ఒక్క పైసా ఇవ్వని పార్టీలు ఇప్పుడు నీతలు చెబుతున్నారని విమర్శించారు. విద్యార్థుల చదువుల కోసం ఖర్చు పెడుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని చెప్పుకొచ్చారు. నిజంగా నిరుద్యోగులు అంటే కాంగ్రెస్ నేతలు మాత్రమే అని.. వాళ్ళు పదవుల కోసం రాజకీయ నిరుద్యోగులని ఎద్దేవా చేశారు. ఉదయ్‌పూర్ డిక్లరేషన్ అంటూ ఒక్క ఇంటికి ఒక సీటే అన్నారని.. కానీ ఇంటికి ఇద్దరు అభ్యర్థులు పోటీ చేస్తున్నారని తెలిపారు. రేవంత్ రెడ్డి ఎవ రు అవినీతిపరుడు కాదా? నోట్ల కట్టలతో దొరకిన చిల్లరగాడు రేవంత్ రెడ్డి. వాడు కూడా నీతులు చెప్తున్నాడు అంటూ విరుచుకుపడ్డారు. ఆటో యూనియన్‌లను ఆదుకున్నది కేసీఆర్ మాత్రమే అని అన్నారు. రూ.100 కోట్లతో ఆటో కార్మికులను ఆదుకున్నారని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చేది లేదు సచ్చేది లేదన్నారు. ఓట్ల కోసం కాంగ్రెస్ నేతలు సర్కస్ ఫీట్లు చేస్తున్నారన్నారు.మెదక్‌లోకాంగ్రెస్ అభ్యర్థి ఒకడు 48 గంటల కరెంట్ ఇస్తా అని అంటున్నారని... మనకు ఉన్నదే 24 గంటలు, కానీ 48 గంటల కరెంట్ ఎట్లా ఉంటదని ప్రశ్నించారు.

## నగదు కట్టలతో వెళుతున్న కారు దగ్ధం

### కాలిబూడిదయిన నోట్ల కట్టలు

**హైదరాబాద్,నవంబర్27 :** తెలంగాణ ఎన్నికల వేళ నోట్ల కట్టలు పెద్ద సంఖ్యలో బయటపడుతున్నాయి. తాజాగా వరంగల్ జిల్లాలో ఓ కారులో అక్రమంగా తరలిస్తున్న నగదు అగ్నికి ఆహుతైంది. పోలీసుల నిఘా నుంచి తప్పించుకునేం దుకు గుర్తు తెలియని వ్యక్తులు కారు డిక్కీలో నోట్ల కట్టలు పెట్టుకుని శుక్రవారం (నవంబర్ 24న) వరంగల్ నుంచి వర్ధన్నపేట వైపు బయల్దేరారు. బొల్లికు ంట క్రాస్‌రోడ్ వద్దకు రాగానే కారులో నుంచి ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. ఇంజిన్ నుంచి దట్టమైన పొగలు రావడంతో డ్రైవర్ కారును నిలిపివేసి.. అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఈ డబ్బు రూ.30 నుంచి రూ.50 లక్షల వరకు ఉంటుందని పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటనాస్థ లంలో ఉన్న కొన్ని నోట్లను పోలీసుల స్వాధీనం చేసుకున్నారు. పాక్షికంగా దగ్ధమైన కారును మామునూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఘటనా స్థలిని వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ పరిశీలించారు. కారు, అందులోని నగదు ఎవరిదనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి ఎంతగానో కృషి

### మరోమారు ఆఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి

### ఎన్నికల ప్రచారంలో మంత్రి వేముల వేడుకోలు

**నిజామాబాద్,నవంబర్27 :** బాల్కొండ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా అభివృద్ధి చేశానని, తనను మరోసారి పార్టీలకతీతంగా ఆశీర్వదించాలని బాల్కొండ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండలంలోని అమీనాపూర్, లక్కోర గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం లో మాట్లాడారు. కాళేశ్వరం నీటిని పోచంపాడ్‌లో నింపడంతో గుత్ప నవాబు ఎత్తిపోతలకు నీటి కొరత లేకుండా చేశానన్నారు. కుల సంఘ భవనాలకు సీఎం ప్రత్యేక నిధులు తెచ్చినట్లు చెప్పారు. ఈ ప్రొసీడింగ్‌లు వట్టి కాగితాలని, కొందరు దిగజారి దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. అవి వట్టి కాగితాలు కాదని, గట్టి కాగితాలని పేర్కొన్నారు. కుల సంఘ భవనాలు, గృహలక్ష్మి ఇండ్ల నిర్మాణాలు మొదలు పెట్టుకోవచ్చని సూచించారు. బిల్లులు తప్పకుండా వస్తాయని అందుకు తనదే జిమ్మేదార్ అని స్పష్టం చేశారు. ప్రజలను తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే కేసీఆర్ మంచి పోజిషన్‌లో ఉంచుతారని తెలిపారు. తాను మంచి పోజిషన్‌లో ఉంటే మళ్లీ ఎంతో అభివృద్ధిని అందించగలుగుతానన్నారు. కాంగ్రెస్ హయాంలో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు సగానికి పైగా పైరవీకారుల పాలైనవేనని గుర్తు చేశారు. కేసీఆర్ మళ్లీ గెలిస్తే సంక్షేమ పథకాలు నిరంతరంగా కొనసాగుతాయన్నారు.

## నిరుద్యోగులు కష్టపడుతుంటే పేపర్ల లీక్

(మొదటిపేజీ తరువాయి)

కష్టపడి ఉద్యోగాల కోసం పరీక్ష రాస్తే పేపర్ లీకులు చేస్తున్నారు. ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో యువతఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. నిరుద్యోగుల ఆత్మహత్యలపై దుష్ప్రచారం చేస్తోంది ప్రభుత్వం.తెలంగాణ ప్రజలనుఈ ప్రభుత్వం చీకటిలోకి తీసుకెళ్తుంది. యువత దేశానికి పట్టుకొమ్మలు.' అని ప్రియాంక గాంధీ చెప్పారు. 'కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న రాష్టాల్లో యువతకు రెండు లక్షలకుపైగా ఉద్యోగాలు ఇచ్చాం. యువత కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచిస్తుంది. తెలంగాణ ప్రజల అభివృద్ధి కోసం కాంగ్రెస్ కట్టుబడి ఉంది. జాబ్ క్యాలెండర్ విడుదల చేసి కచ్చితమైన ఉద్యోగాల కల్పన అందిస్తాం. ప్రతీ మండలంలో ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటు చేస్తాం. యువతకు నాణ్యమైన విద్య, ఉద్యోగ అవకాశాలు ఇస్తామని మేము హామీ ఇస్తున్నాం. ఇక్కడి మహిళలు ఎంతో ఇబ్బందికర జీవితం గడుపుతున్నారు. మహిళలపై ఎన్నో అత్యాచారాలు జరుగుతున్నాయి. మహిళల రక్షణ, గౌరవం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం ఏం చేయలేదు. రైతు సోదరులు ఎన్నో కష్టాలు పడుతున్నారు. అన్ని వర్గాలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి. కాంగ్రెస్ సర్కార్ రాగానే అందరికీ సంక్షేమం అందిస్తాం. కాళేశ్వరం, మిషన్ భగీరథ పథకాలు కుంభకోణాల కు కేరాఫ్ గా మారాయి.బీఆరెస్, బీజేపీ రెండు ఒక్కటే. అందుకే మార్పు కావాలి... కాంగ్రెస్ రావాల న్నారు

# హైదరాబాద్ మెట్రో రైల్లో మంత్రి కేటీఆర్

- రాయదుర్గం మెట్రో నుంచి బేగంపేట మెట్రో స్టేషన్‌కు ప్రయాణం
- ప్రయాణికులతో మంత్రి సరదాగా ముచ్చట్లు







**హైదరాబాద్,నవంబర్27 :** హైదరాబాద్ మెట్రో రైల్లో మంత్రి కేటీఆర్ సందడి చేశారు. సామాన్య ప్రయాణికుడిలా నిలబడి ప్రయాణించారు. మంత్రి తమ మధ్యలోకి రావడంతో ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం మంత్రి కేటీఆర్ రాయదుర్గం మెట్రో స్టేషన్ నుంచి బేగంపేట మెట్రో స్టేషన్ వరకూ ప్రయాణించారు. హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో క్రెడాయ్ ఆధ్వర్యంలో జరిగిన స్థిరాస్తి సదస్సు శుక్రవారం జరిగింది. ఈ సదస్సులో పాల్గొన్న మంత్రి కేటీఆర్ అక్కడి నుంచి నేరుగా రాయదుర్గం మెట్రో స్టేషన్ కి వచ్చి రైలు ఎక్కారు. అలా రాయదుర్గం నుంచి బేగంపేట వరకు మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌తో సెల్ఫీలు దిగేందుకు మెట్రో ప్రయాణికులు ఆసక్తి చూపారు. మంత్రి కేటీఆర్ తన 20 నిమిషాల ప్రయాణంలో పలువురితో ముచ్చటించారు. ఇంటర్మీడియట్ చదువుతూ వైద్య విద్య కోసం శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినితోపాటు, ఇప్పటికే ఎంబీబీఎస్ కోర్స్ చదువుతున్న మరో విద్యార్థి మంత్రి కేటీఆర్ దగ్గరికి వచ్చి మాట్లాడారు. జర్మనీలో బయోటెక్నాలజీ రంగంలో పనిచేస్తున్న మరో ప్రయాణికుడు కేటీఆర్ వద్దకు వచ్చి సెల్ఫీ తీసుకున్నారు. ఈ సందర్భంగా జర్మనీతో సమానంగా బయోటెక్నాలజీ రంగంలో హైదరాబాద్ అభివృద్ధి చెందుతున్న తీరు పైన కేటీఆర్ కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్ ఈ రంగంలో అభివృద్ధి చెందుతున్న తీరు తనకు ఎంతో గర్వాన్ని ఇస్తుందని తెలిపారు. జూబ్లీహిల్స్ చెక్ పోస్ట్ వద్ద మెట్రోలో ఎక్కిన పలువురు విద్యార్థినిలు మంత్రి కేటీఆర్ తో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన ఈ ఐదుగురు విద్యార్థినుల బృందం హైదరాబాద్ నగరంలో మెడికల్ కోడింగ్ శిక్షణను పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చిన మీకు ఈ మెడికల్ కోడింగ్ శిక్షణకు సంబంధించిన ఆలోచన ఏ విధంగా వచ్చిందని ఈ సందర్భంగా కేటీఆర్ వారితో సంభాషించారు. మెడికల్ కోడింగ్ పూర్తి చేసుకున్న తర్వాత ఉపాధి అవకాశాలు ఉన్న విషయాన్ని తమ స్నేహితులతో తెలుసుకొని, ప్రస్తుతం తమ శిక్షణ పూర్తి చేసుకునన్నామని తెలిపారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చినప్పటికీ కూడా తక్కువ మంది దృష్టి సారించే విభిన్నమైన మెడికల్ కోడింగ్ రంగంలో పట్టుదలతో ఉద్యోగం కోసం ప్రయత్నం చేస్తున్న వారికి కేటీఆర్ ఆల్ ద బెస్ట్ తెలిపారు. వీరితోపాటు పలువురు మహిళలు, వృద్ధులతో కూడా మంత్రి కేటీఆర్ మాట్లాడారు. కేరళకు చెందిన ఒక టూరిస్ట్ హైదరాబాద్ నగరంలో మూడు రోజులపాటు పర్యటిస్తున్నట్టు తెలిపారు. హైదరాబాద్ నగరం నేను ఇంటర్నెట్ లో తెలుసుకున్న దానికన్నా గొప్పగా ఉన్నదని, ముఖ్యంగా నూతనంగా వచ్చిన అనేక కట్టడాలు, రోడ్లను చూస్తే ఒక విదేశీ నగరంలో పర్యటిస్తున్నట్లు అనిపించిందని ఆయన ప్రశంసించారు. నేను ఎవరో తెలుసా అని ఆ టూరిస్ట్ ని మంత్రి కేటీఆర్ అడిగినప్పుడు, మీరు ఎందుకు తెలవదు మాకు, ముఖ్యంగా తెలంగాణకు కిటెక్స్ పరిశ్రమ వచ్చినప్పుడు మీ గురించి విస్తృతమైన చర్చ మా రాష్ట్రంలో జరిగిందన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు.

## ఇల్లు కొనుక్కునే వారికోసం కొత్త ప్లాన్



- రుణవడ్డీని ప్రభుత్వమే భరించేలా పథకం
- మధ్యతరగతి ప్రజలకు కెటిఆర్ ఆఫర్

**హైదరాబాద్,నవంబర్27 :** తెలంగాణ వాసులకు మరో శుభవార్త వినిపించనున్నట్టు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల వేళ ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు ఆకర్షణీయమైన పథకాలు, హామీలతో జనరంజకమైన మేనిఫెస్టో ప్రకటించిన బీఆర్ఎస్ పార్టీ.. త్వరలోనే ఇంకో కొత్త పథకాన్ని ప్రకటించేందుకు సిద్ధంగా ఉందని కేటీఆర్ తెలిపారు. హెచ్ఐసీసీలో క్రెడాయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్థిరాస్తి శిఖరాగ్ర సదస్సు 2023 లో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడిన తొమ్మిదిన్నరేళ్లలో.. కొవిడ్ మహమ్మారితో పాటు ఎన్నికల వల్ల కేవలం ఆరున్నరేళ్లు మాత్రమే పరిపాలించామని కేటీఆర్ చెప్పారు. ఈ సందర్భంగా.. కొత్తగా ఇల్లు కొనుక్కోవాల నుకుంటున్న వారి కోసం సరికొత్త పథకాన్ని ప్లాన్ చేసినట్టు పేర్కొన్నారు. తెలంగాణలో ప్రతి ఒక్కరి ఇల్లు అనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. హౌసింగ్ ఫర్ ఆల్ అనే నినాదం పెట్టుకున్నామని తెలిపారు. తెలంగాణలో ఏ ఒక్క కుటుంబం కూడా ఇల్లు లేకుండా ఉండకూడదన్నది తమ ఉద్దేశమని తెలిపారు. అయితే.. ఈ హౌసింగ్ ఫర్ ఆల్ అంటే.. డబుల్ బెడ్ రూం ఇండ్లు కట్టిస్తారా అని డౌట్ రావచ్చని.. డబుల్ బెడ్ రూం ఇండ్లు, గృహలక్ష్మి రెండూ ఉంటాయని.. వాటితో పాటుగా మరో కొత్త పథకాన్ని కూడా కేసీఆర్ ఆలోచించారని కేటీఆర్ తెలిపారు. కొత్తగా ఇళ్లు కొనాలనుకుంటున్న మధ్యతరగతి కుటుంబాల కోసం త్వరలోనే కొత్త పథకం తీసుకురాబోతున్నట్లు కేటీఆర్ తెలిపారు. ఎవరైతే లోన్ తీసుకుని ఇండ్లు కొనుక్కోవాలనుకునే మిడిల్ క్లాస్ వారి కోసం ఈ పథకాన్ని అమలు చేసేందుకు చూస్తున్నామని తెలిపారు. ఈ పథకం ద్వారా ప్రభుత్వమే ఆ లోన్‌కు సంబంధించిన ఇంట్రెస్ట్‌ను ప్రభుత్వమే కట్టేలా ప్లాన్ చేస్తున్నట్టు కేటీఆర్ పేర్కొన్నారు. దీని ద్వారా.. ప్రతి ఒక్కరికి ఇల్లు అనే కళ నెరవేరనుందని తెలిపారు.

## రేవంత్ దూకుడు

(మొదటిపేజీ తరువాయి)

అభ్యర్థి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడారు. డిసెంబర్ 9న కాంగ్రెస్ పార్టీ సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మేనిఫెస్టోను ప్రజలు స్వాగతిoచారని అన్నారు. అధికారంలోకి రాగానే కొత్త ఉద్యోగాలను సృష్టించి.. కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. నకిరేకల్ బీఆర్ఎస్ అభ్యర్థి చిరుమర్తి లింగయ్యను ఎవరూ పట్టించు కోవద్దని చెప్పారు. నకిరేకల్ కాంగ్రెస్ అభ్యర్థి వేముల వీరేశాన్ని భారీ మెజార్టీతో గెలిపిం చాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలు, నాయకులంతా కష్టపడి పని చేయాలని కోరారు. కేసీఆర్, మంత్రి జగదీష్ రెడ్డి అడ్డుపడ్డా ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఒక్క సీటు కూడా గెలవలేరని చెప్పారు.

## కెసిఆర్‌ను ఇంటికి పంపించాలి

(మొదటిపేజీ తరువాయి)

దినోత్సవం అధికారికంగా నిర్వహిస్తామని చెప్పారు. కేసీఆర్ కుమారుడు కేటీఆర్ కోసం వారు వేల కోట్ల అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ఆయన ఇచ్చిన ఏ హామీని కేసీఆర్ సర్కార్ నెరవేర్చలేదని విమర్శించారు. కేసీఆర్ పదేళ్లుగా తెలంగాణను నాశనం చేయడమే కాకుండా.. తెలంగాణలో ఆర్టీసీ స్థలాలను ప్రభుత్వం కబ్జా చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగాల నియామకం కోసం పెట్టిన పరీక్షలను పేపర్ లీకేజ్‌ల పేరుతో అన్యాయం చేశారని విమర్శించారు. 2014లో దళితుడ్ని సీఎంను చేస్తానని హామీ ఇచ్చి.. కేసీఆర్ దాన్ని మాట తప్పారని విమర్శించారు. కానీ, బీజేపీ బీసీ వ్యక్తిని ముఖ్యమంత్రిని చేస్తుందని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. నిజామాబాద్ లో పసుపు రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు ఏర్పాటు చేసిందని చెప్పారు. నిజామాబాద్ జిల్లాలో ఎక్కువగా ఉన్న బీడీ కార్మికుల కోసం నిజామాబాద్‌లో ప్రత్యేక హాస్పిటల్ ను కూడా కట్టిస్తామని చెప్పారు. బీజేపీ అధికారంలోకి రాగానే కేసీఆర్ ప్రభుత్వం విధిస్తున్న సెస్, వ్యాట్ లాంటి పన్నులను తొలగించి ధరలను తగ్గిస్తామని చెప్పారు.

## సంక్షేమంలో టాప్

(మొదటిపేజీ తరువాయి)

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యాచరణను సంప్రదాయ పద్ధతిలోనే కాకుండా, తన సాహిత్య ప్రతిభతో సోషల్ మీడియాలోనూ, పాటలు, సాహిత్యం, పుస్తకాల రూపంలోనూ సృజనాత్మక విధానాల్లో ప్రభుత్వ కార్యాచరణను జనంలోకి తీసుకుపోయేలా సీనియర్ జర్నలిస్ట్ రమేష్ హజారీ పాటుపడుతున్న తీరును కేటీఆర్ ప్రశంసించారు.

## బూటకపు మాటలతో బిఆర్ఎస్ మోసం

- తెలంగాణ ఆకాంక్షలను తుంగలో తొక్కారు
- అధికారంలోకి రాగానే జాబ్ క్యాలెండర్
- మలివిడత ప్రచారంలో ప్రియాంకగాంధీ



**జనగామ,నవంబర్27 :** ఎన్నికల టైంలో బీఆర్ఎస్ చెప్పే బూటకపు మాటలు నమ్మొద్దని కాంగ్రెస్ నేత ప్రియాంక గాంధీ తెలంగాణ యువతకు పిలుపునిచ్చారు. పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరులో జరిగిన కాంగ్రెస్ విజయభేరి సభకు ప్రియాంక గాంధీ హాజరయ్యారు . పదేండ్లుగా తెలంగాణలో బీఆర్ ఎస్ అధికారంలో ఉంది.. ఏ లక్ష్యం కోసమైతే రాష్ట్రాన్ని తెచ్చుకున్నామో అవి ఒక్కటైనా నెరవేరాయా అని ప్రశ్నించారు. ఈ పదేళ్లలో ఎంత మంది యువకులు ఉపాధి, ఉద్యోగాలు కల్పించారో బీఆర్ ఎస్ ప్రభుత్వం చెప్పాలన్నారు. ఉద్యోగాలకోసం యువత కష్టపడుతుంటే.. బీఆర్ ఎస్ ప్రభుత్వం మాత్రం లీకులు చేస్తోందని ఆరోపించారు ప్రియాంక గాంధీ. పేపర్ లీకులతో యువతి ఆత్మహత్య చేసుకుంటే తప్పుడు ప్రచారం చేశారని ఆరోపించారు. యువకులే దేశ నిర్మాతలు.. అలాంటి యువత అభ్యున్నతి కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని.. అధికారంలోకి రాగనే యువత, నిరుద్యోగులకోసం జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ప్రియాంక గాంధీ హామీ ఇచ్చారు. పదేళ్లో రైతుల నుంచి బీఆర్ ఎస్ ప్రభుత్వం భూములను లాక్కొందని ప్రియాంక గాంధీ ఆరోపించారు. త్యాగాలతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీని గెలించుకుంటే ఏ లక్ష్యంతో అయితే రాష్ట్రాన్ని తెచ్చుకున్నామో.. అవి నేరవేరుతాయని ప్రియాంక గాంధీ చెప్పారు. అన్ని వర్గాలను మోసం చేసిన కేసీఆర్ సర్కార్‌కు ఎక్స్ పైరీ డేట్ వచ్చేసిందని.. నీళ్లు, నిధులు, నియామకాల విషయంలో తమ ఆకాంక్షలను నెరవేరుస్తుందని ప్రజలు బీఆర్ఎస్‌కు అవకాశం ఇస్తే.. వాటిని ఈ ప్రభుత్వం పూర్తిగా మర్చిపోయిందని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ విమర్శించారు. బీఆర్ఎస్, బీజేపీలు రెండు కుమ్మక్కు అయ్యాయని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాలు పేదల కోసం చేసిందేమి లేదని స్పష్టం చేశారు. పదేళ్లుగా అధికారంలో ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అహంకారంతో విర్రవీగుతున్నాయని, సామాన్యులు, రైతుల సంక్షేమం గురించి ఈ ప్రభుత్వాలు మరిచిపోయాయని మండిపడ్డారు. తప్పు చేసిన పిల్లలకు తల్లిదండ్రులు బుద్ధి చెప్పినట్లుగానే ప్రజల ఆకాంక్షలను మర్చిపోయిన బీఆర్ఎస్ సర్కార్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం త్యాగాలు, బలిదానాలతో ఏర్పడిందని త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ పురోగతి సాధించాలంటే రాష్ట్రంలో మార్పు రావాలి కాంగ్రెస్ రావాలని పిలుపునిచ్చారు.హుస్నాబాద్ కాంగ్రెస్ విజయ భేరి సభలో ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేసీఆర్ సర్కారుపై విమర్శలు గుప్పించారు. ప్రాజెక్టులు అవినీతి మయంగా మారిపోయాయని ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ కుటుంబ సభ్యులకు మాత్రమే మంత్రి పదవులు ఇచ్చారని విమర్శించారు. తెలంగాణ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగు తున్నాయని తెలిపారు. కష్టపడి చదివితే పేపర్ లీకులు చేస్తున్నారని విమర్శించారు. ఢిల్లీలో బీజేపీకి బీఆర్ఎస్ మద్దతు ఇస్తే, తెలంగాణ బీఆర్ఎస్‌కు బీజేపీ మద్దతు ఇస్తోందని ప్రియాంక గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకుముందు శంషాబాద్ చేరుకున్న ప్రియాంకకు కాంగ్రెస్ నేతలు ఘనంగా స్వాగతం పలికారు. వాతావరణం అనుకూలించకపోవడంతో ఆమె రోడ్డు మార్గంలో ప్రచారానికి వచ్చారు.

## సింగరేణిని ఆగం పట్టించిన కాంగ్రెస్

(మొదటిపేజీ తరువాయి)

విపరీతమైన బాధలు పడ్డాం. సింగరేణిలో డిపెండెంట్ ఉద్యోగాలు ఉండే. వాటిని ఊడగొట్టింది కాంగ్రెస్సే కదా? గవర్నమెంట్ కాంగ్రెస్సే. ఒప్పందాలపై సంతకాలు పెట్టి ఉన్న హక్కులను పోగొట్టారు. తెలంగాణ వచ్చిన తర్వాత దాన్ని పునరుద్ధరించుకున్నాం. అంతేకాకుండా 15వేల మందికి ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. మీ కండ్ల ముందు జరిగిన చరిత్ర. అనేక కారణాలు ఉన్నయ్. కాంగ్రెస్ వాళ్లు ఉన్నప్పుడు ఇవ్వలేదు. మేం ఇస్తుంటే ఓరుస్త లేరు' అంటూ విమర్శించారు. ఎన్నో ఏండ్ల నుంచి పరిష్కారం కానీ సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. అన్ని వర్గాలను, కులం మతం అనే తేడా లేకుండా కలుపుకొని ముందుకు తీసుకుని పోతుంది బీఆర్ఎస్ ప్రభుత్వం. అందుకే మీరు మంచి పద్ధతుల్లో ఆలోచన చేసి ఓటేస్తే మంచి జరుగుతది. చందర్ గురించి మీకు ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఉద్యమకారుడు. ఉద్యమ కాలంలో 74 రోజులు జైల్లో ఉన్నాడు. ఆయన కూడా సింగరేణి కార్మికుడి కుమారుడు. కాబట్టి సింగరేణి గురించి బాగా అవగాహనం ఉంది. ఇక బొగ్గు, నీళ్లు ఉన్నాయి. రవాణా వసతి ఉంది. ట్రైన్ కూడా ఉంది. మాకు పరిశ్రమలు లేవు అని చందర్ చెప్పారు. రామగుండం నిర్లక్ష్యానికి గురైంది సమైక్య రాష్ట్రంలో. మనం ఇప్పుడు కుదుటపడ్డాం. ఈ ప్రాంతానికి రావాల్సిన పరిశ్రమల గురించి ఆలోచించి తీసుకువస్తాం. దాని కోసం నేను కృషి చేస్తాను' అని కేసీఆర్ హామీ ఇచ్చారు. ఎన్నడన్నా సింగరేణి చరిత్రలో కార్మికులకు రూ. 1000 కోట్లు పంచారా అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. కానీ ఇవాళ బీఆర్ఎస్ గవర్నమెంట్ కార్మికులకు బోనస్, లాభాల వాటా కింద 32 శాతం ఇచ్చిందని కేసీఆర్ గుర్తు చేశారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని, గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతుగా ప్రసంగించారు. సింగరేణి మనది మనకే ఉండే. ఉన్న తెలంగాణను ఊడగొట్టినట్టు, సింగరేణిని ముంచిది కూడా కాంగ్రెస్ పార్టీ. ఆ పార్టీకి చేత కాక కేంద్రం వద్ద అప్పులు తెచ్చి, అవి తిరిగి కట్టలేక 49 శాతం వాటా వాళ్లకు కట్టబెట్టారు. కాంగ్రెస్ చేతకాని తనం వల్ల వంద శాతం మనకున్న సింగరేణి, అప్పుల కింద కేంద్రానికి సగం వాటా పోయింది. ఇదే కాంగ్రెస్ ఇంటక్, ఐటక్ నాయకులు డిపెండెంట్ ఉద్యోగాలు వద్దని సంతకాలు పెట్టిన భక్తులు కూడా వాళ్లే. ఇవాళ 15 వేల మంది ఉద్యోగాలు ఇచ్చుకున్నాం. ఎన్నడన్నా సింగరేణి చరిత్రలో 1000 కోట్లు పంచారా..? బోనస్ కానీ, లాభాలా వాటా కానీ ఇవాళ 32 శాతం ఇచ్చుకుని ముందుకు పోతున్నాం. సింగరేణి అన్ని రకాలుగా కాపాడే బాధ్యత తీసుకుని ముందుకు పోతున్నాం అని కేసీఆర్ తెలిపారు. భూపాలపల్లికి వంద శాతం ఇంజినీరింగ్ కాలేజీ తీసుకువస్తాం. ఆ బాధ్యత నాది అని మనవి చేస్తున్నా. భూమపాల్లిని జిల్లా చేసిందే కేసీఆర్. గతంలో మధుసూదనాచారి ఉన్నప్పుడు రెండు, మూడు సార్లు వచ్చాను. భూపాలపల్లి చాలా అభివృద్ధి చేసుకున్నాం. వెంకటరమణారెడ్డి నా వద్దకు ఎప్పుడొచ్చినా నియోజకవర్గం పని అడుగుతడు. పర్సనల్ పని అడగలేదు. సీనియర్ నాయకుడు, అనుభవం ఉన్న నాయకుడు. తప్పకుండా భూపాలపల్లికి మేలు జరగాలంటే వెంకటరమణా రెడ్డి గెలవాలి. గెలిస్తేనే లాభం జరుగుతది. లేకపోతే కింద మీద అయితది, ఆగమయ్యే ఆస్కారం ఉంటది. మీరంతా పట్టుబట్టి వర్షంలో కూడా ఇంత పెద్ద సంఖ్యలో సభకు ఎలా హాజరయ్యారో, ఇదే పద్ధతిలో నవంబర్ 30న ఓట్లు వేయించి గెలిపించాలని కోరుతున్నా అని చెబుతూ కేసీఆర్ తన ప్రసంగాన్ని ముగించారు.

# ఎదురుదాడితో నిజాలు దాచగలరా?

తెలంగాణ ఏర్పడి దాదాపు పదేళ్లు కావస్తోంది. కెసిఆర్ రెండు పర్యాయాలుగా అధికారంలో ఉన్నారు. అనేక పథకాలు చేపట్టారు. ఇందులో అభివృద్ధి కన్నా దుబారా పథకాలు ఎక్కువగానే ఉన్నాయి. దుబారా పథకాలను సరిదిద్దుకునే ప్రయత్నం చేస్తామని ఎక్కడా చెప్పడం లేదు. ధరణి, రైతుబంధు, దళితబంధు, బిసి బంధు, ఉచిత విద్యుత్, కిలో రూపాయి బియ్యం వంటి వాటితో వేలకోట్లు దుబారా సాగుతోంది. అధికారంలో ఉన్న కెసిఆర్ ఈ పథకాలను గొప్పగా చెప్పుకుంటే సరిపోదు. దుబారాను అరికట్టాలన్న సంకల్పం ప్రకటించడం లేదు. సరికదా కాంగ్రెస్ 50 ఏళ్లు అధికారంలో ఉందన్న నినాదం పదేపదే చేస్తోంది. తెలంగాణ ఏర్పడ్డ తరవాత కాంగ్రెస్ అధికారమే చేపట్టలేదు. నిజానికి పదేళ్ల తెలంగాణ జరిగిన అవకతవ కలు, అక్రమాలపై ఎక్కడా చర్చకు రాకుండా కెసిఆర్, ఆయన మంత్రులు జాగ్రత్తగా చూస్తున్నారు. విపక్షాలు లేవనెత్తిన సమస్యలు, సవాళ్లపై సమాధానం ఇవ్వడం లేదు. ధరణి అవకతవకలపై ఎక్కడా కెసిఆర్ కానీ మంత్రులు కూడా స్పందించడం లేదు. ధరణి ఉండాలా వద్దా అని మాత్రం ప్రచారంలో ఆడుగుతున్నారు. రైతుబంధులో కూడా బడాబాబులకు వేలకోట్లు కట్టబెడుతున్నారు. రైతుబంధు పేరుతో జరుగుతున్న అవినీతిని ప్రశ్నిస్తే సమాధానం రావడం లేదు. దారుణమేమంటే ఎన్నారైలు కూడా రైతుబంధులో లబ్ధిపొందుతున్నారు. కొందరు మంత్రులు, అధికారులు కూడా ఇందులో ఉన్నారు. ఇకపోతే దళితబంధు పేరుతో అధికార పార్టీ అనుచరుల కు అప్పనంగా డబ్బుల పందేరం జరుగుతోంది. అయితే ఇవే అంశాలను ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ తమ ప్రచారంలో పదేపదే లేవనెత్తుతోంది. ఉద్యోగాల భర్తీ, పేపర్ల లీకేజీలు, ధరణి పోర్టల్ సమస్యలు, ప్రజలకు పాలకులు అందుబాటులో లేకపోవడం, కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలు, ఎమ్మెల్యేలపై వ్యతిరేకత తదితర అంశాల్లో తప్పులను సవరించుకుంటారా అన్నదానికి స్పష్టమైన సమాధానాలు రావడం లేదు. అధికారంలో ఉన్న పార్టీ నిజానికి వీటిపై చర్చకు ముందుకు రావాలి. దుబారా విషయంలో నిక్కచ్చిగా ఉండాలి. కానీ కెసిఆర్ ప్రభుత్వం అలాంటి ప్రయత్నాలు చేయడం లేదు. కిలోబియ్యం, జనాభాను మించి తెల్ల రేషన్ కార్డులు వంటి వాటి విషయంలోనూ దాటవేత ధోరణిని అవలంబిస్తున్నారు. గతంలో ఎప్పుడూ లేనంతంగా ఇప్పుడు ప్రజల్లో ఈ అంశాలపై చర్చ సాగుతోంది. అయితే ప్రజల నుంచి, ప్రతిపక్షాల నుంచి పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్న క్రమంలో కొన్నిచోట్ల కాళేశ్వరం, ధరణి, టీఎస్‌పీఎస్సీ, రైతుబంధుపై సర్దిచెప్పే ప్రయత్నం చేస్తున్నా..కేవలం దాటవేత ధోరణి లోనే సాగుతోంది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడే కొద్దీ బీఆర్ఎస్ నేతల స్వరం మారుతున్నది. తమ పాలనలో కొన్ని లోపాలు ఉన్న మాట నిజమేనని సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు మెల్లగా అంగీకరిస్తున్నారు. తమ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి ఉందని వివిధ సందర్భాల్లో ఒప్పుకుంటున్నారు. తమ పాలనలోని లోపాలను సరిదిద్దుకుంటామని, మళ్లీ తమనే ఆశీర్వదించాలని ప్రజలను కోరుతున్నారు. భూ రికార్డుల ప్రక్షాళనకు ధరణి సర్వరోగ నివారిణి అని ఇన్నాళ్లుగా చెప్తూ వచ్చిన సీఎం కేసీఆర్, బీఆర్ఎస్ ముఖ్య నేతలు.. ఇప్పుడు పోర్టల్‌లో ఒకటి రెండు లోపాలు ఉన్నాయని చెప్తున్నారు. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత లోపాలను సరిదిద్దుతామని అంటున్నారు. ధరణి స్థానంలో కాంగ్రెస్ తీసుకువస్తామని చెప్తున్న 'భూమాత'పైనా కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు. పహాణీలో కబ్జాదారు కాలమ్ పెడతారని, పట్వారీల వ్యవస్థను మళ్లీ తీసుకువస్తారని, ధరణిని తీసేస్తే భూములు రైతుల చేజారుతాయని ఎదురుదాడి చేస్తున్నారు. అంటే ప్రజల్లో ఓ కొత్త రకమైన భయాన్ని సృష్టించడం ద్వారా తమ తప్పిదాలను కప్పిపుచ్చుకునే యత్నంలో కెసిఆర్ ఉన్నారు. ధరణిలో లోపాలు సవరిస్తామని సీఎం

కేసీఆర్ తన ప్రతి సభలో ప్రజలకు నచ్చజెప్పే ప్రయత్నం చేస్తున్నా...ప్రజల్లో నమ్మకం కుదరడం లేదు. ధరణి పోర్టల్ తీసేస్తే రైతుబంధు, రైతుబీమా రాదని చేస్తున్న హెచ్చరికలు కూడా ప్రజలను తప్పుదోవ పట్టించేవిగా ఉన్నాయి. మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత దీనిపై సీలింగ్ పెడతాం అని కెటిఆర్ కొన్ని సందర్భాల్లో చెప్పుకొచ్చారు. కానీ దీన్ని బలంగా చెప్పలేక పోతున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో లోపాలను సమర్థించుకునేందుకు అధికార పార్టీ ప్రయత్నం చేసింది. మేడిగడ్డ బ్యారేజీ పిల్లర్లు కుంగిపోవటం, అన్నారం బ్యారేజీలో బుంగలు పడి నీళ్లు లీకైన ఫొటోలు, వీడియోలు బయటపడటంతో కేటీఆర్, హరీశ్‌రావు ఎదురుదాడికి దిగుతున్నారు. కాళేశ్వరం అంటే ఒక్క బ్యారేజీనే కాదంటూ.. మేడిగడ్డలోని లోపాలను తక్కువ చేసి చూపించే ప్రయత్నం చేస్తున్నారు. నిర్మాణ సంస్థనే వాటిని రిపేర్ చేసి ఇస్తుందని, ప్రభుత్వం పై ఒక్క రూపాయి భారం పడదని కెసిఆర్ అంటున్నారు. మరోవైపు దాదాపు 70 ప్రచార సభల్లో మాట్లాడిన సీఎం కేసీఆర్.. కాళేశ్వరం మీద ఒక్క మాట కూడా మాట్లాడకపోవడం గమనార్హం. ప్రజలకు సీఎం కేసీఆర్ అందుబాటులో ఉండటం లేదన్న వాస్తవాన్ని కెటిఆర్ కొట్టి పడేస్తున్నారు. అధికారులు, ఎమ్మెల్యేలు ఉండగా కెసిఆర్ ఎందుకు అందుబాటులో ఉండాలని కెటిఆర్ చేస్తున్న వాదన వింతగా ఉంది. ప్రజలు సీఎంను కలవాల్సిన అవసరం ఏమిటని ఓవైపు ప్రశ్నిస్తూనే.. ప్రజలను కలవకపోవడం పొరపాటేనని అంగీకరిస్తున్నారు. గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా సీఎం కేసీఆర్ ఉన్నా అక్కడి నాయకులు, ప్రజలకు అందుబాటులో ఉండటం లేదు. దీంతో నాయకులంతా పార్టీని వీడి వెళ్లేందుకు రెడీ కావడంతో.. వారితో కేసీఆర్ ప్రత్యేకంగా సమావేశం పెట్టి సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీలో ఆలస్యం, పేపర్ల లీకేజీ నేపథ్యంలో ప్రభుత్వం తప్పులేదన్న పద్ధతిలో మాట్లాడుతున్నారు. టీఎస్‌పీఎస్సీ పేపర్ల లీకేజీలతో పాటు బోర్డులో ఉన్న లోపాలను సవరిస్తామని, బోర్డును ప్రక్షాళన చేస్తామని వారికి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు.

తాము మళ్లీ అధికారంలోకి వచ్చిన తర్వాత జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఇప్పుడు హామీ ఇవ్వడం ద్వారా గత పదేళ్లలో ధోకా చేశామని అంగీకరించారు. మొత్తంగా ఎన్నికల సమయం దగ్గర పడుతున్న వేళ ఎదురుదాడి తీవ్రం చేశారు.

తమ పాలనలో అంతా మంచే జరుగుతోందని కలర్ ఇస్తున్నారు. కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్న దుష్ప్రచారం చేస్తున్నారు. అయితే ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరు ఏం చెబుతున్నారో చూస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే ప్రజల తీర్పు ఉంటుందా లేదా అన్నది చూడాలి.

# మహిళల హక్కుల పట్ల అవగాహన అవసరం

## నవంబర్ 25...అంతర్జాతీయ స్త్రీ హింసా వ్యతిరేకదినం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఆధునిక సమాజంలో గృహ హింసలు, స్త్రీలపై అత్యాచారాలు, లైంగిక వేధింపులు నానాటికీ అధికం అవుతున్నాయి . అత్మనూనతా భావానికి లోనై స్త్రీలు ఆత్మహత్యలు చేసుకోవడం కొనసాగుతూ ఉన్నాయి. వీటిన్నింటినీ అరికట్టే ప్రయత్నములో 1999 డిసెంబరు 17 వ తేదీన ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని చేసి, ప్రతి ఏడు నవంబరు 25 న స్త్రీల హక్కుల పరిరక్షణ, స్త్రీ హింసా వ్యతిరేక దినముగా పాటించాలని ఈ తీర్మానించింది.

అనాదినుండీ అబలలుగా ముద్ర వేయ బడిన ఆడవారికి అడుగు వేస్తే ఆపద.. గడియ గడియకో గండం.. అనుక్షణం ఆందోళన.. మహిళలపై అణచివేతలు కొనసాగు తుండడం నిత్యకృత్యాలే అవుతున్నాయి. మహిళలకు రాజ్యాంగం ఎన్నో హక్కులు కల్పించినా వాటిపై సరైన అవగాహన లేకపోవడం, కనీసం వాటి గురించి తెలియక పోవడంతో అతివలు మరింత అన్యాయాలకు గురవుతున్నారు. ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు తెస్తున్నా ఆచరణలో సాధ్యం కాని పరిస్థితి. పుట్టక ముందే భ్రూణ హత్యలు, పుట్టిన తర్వాత వివక్షలు, మగువల జీవితాలను నరక ప్రాయం చేస్తున్నాయి. తమపై వివక్షను, వేధింపులను ఎదుర్కోవడానికి వారు ఎలాంటి నేరాలకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెలుసు కోవాల్సిన అవసరం ఉంది. అందులో భాగంగా భారతీయ శిక్ష స్మృతి లోని కొన్ని ప్రధాన సెక్షన్ లు




సెక్షన్ 100 ప్రకారం ఆత్మరక్షణ కోసం, ఒక వ్యక్తి మీద దాడి చేస్తే సదరు వ్యక్తి చనిపోయినా మీకు శిక్ష పడదు. 166(బి) సెక్షన్ ప్రకారం.. బాధితురాలికి ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స ఇవ్వకపోతే సంబంధిత సిబ్బంది, యాజ మాన్యం మీద కేసు వేయవచ్చు. 228(ఏ) సెక్షన్ ద్వారా లైంగిక దాడికి గురైన మహిళ అనుమతి లేకుండా మీడియాలో ఆమె పేరు, ఫొటోలు ప్రచురించ కూడదు. అలా చేసిన పక్షంలో సదరు సంస్థపై చర్యలు తీసుకోవచ్చు. 354 సెక్షన్ ప్రకారం – స్త్రీ శరీరాన్ని లైంగిక ఉద్దేశంతో చూసినా, తాకినా, అవమాన పర్చినా, అనుమతి లేకుండా ఫొటో, వీడియో తీసినా ఈ సెక్షన్ కింద ఫిర్యాదు చేయవచ్చు. 376 సెక్షన్ కింద.. మహిళల అనుమతి లెకుండా సెక్సులో పాల్గొంటే అది అత్యాచారంగా భావించి అది చట్టరీత్యా నేరం అవుతుంది. ఒకవేళ మైనర్ బాలిక ఆమె ఇష్ట ప్రకారమే చేసినా పురుషుడినకి %ూాజుూా% చట్టం క్రింద సుమారు పది సంవత్సరాల కఠిన కారాగార శిక్ష. భార్య ఉండగా.. మరో పెళ్లి చేసుకుంటే 494 సెక్షన్ ప్రకారం అతని మీద కేసు నమోదు చేయవచ్చు. కేసు రుజువైతే ఏడేళ్ల జైలు శిక్ష పడుతుంది. 498(ఏ) సెక్షన్– ఓ వివాహితను ఆమె భర్త కానీ, భర్త బంధువులు కానీ అదనపు కట్నం కింద ధన, వస్తు, ఆభరణాలు అడిగితే ఈ సెక్షన్ ప్రకారం శిక్షార్హులు. గృహిణులను శారీర కంగా, మానసికంగా, హింసించినా, అందుకు ప్రేరేపించినా, ప్రోత్సహించినా గృహ హింసా చట్టం కింద కేసు వేయ వచ్చు. కనీసం మూడేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. 509 సెక్షన్ – మహిళ లతో అవమానంగా మాట్లాడినా, సైగలు చేసినా, అసభ్యకర వస్తువులను ప్రదర్శించినా ఈ చట్టం ప్రకారం శిక్షకు అర్హులు. ఒంటరిగా ఉన్నప్పుడు అసభ్యకరంగా పాటలు పాడుతూ, శబ్దాలు చేస్తూ ఎవరైనా ఇబ్బంది పెడితే సెక్షన్ 294 ప్రకారం వారిపై ఫిర్యాదు చేయవచ్చు. కనీసం మూడు నెలలకు తగ్గకుండా వారికి జైలుశిక్ష, లేదా కొంత జరిమానా వేయవచ్చు. ఉద్దేశ పూర్వకంగా ఎవరైనా మహిళను వెక్కిరించినా, అనుకరించినా, వారిపై సెక్షన్ 354(డీ) ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితులకు 3 నుంచి 5 ఏళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశముంది. పనిచేసే ప్రదేశాల్లో తోటి ఉద్యోగులు గానీ, బాస్ గానీ ఆఫీసు పనుల్లో అలుసుగా తీసుకొని సెక్సువల్ కాంటాక్ట్ కోసం ఇబ్బంది పెడితే 2013 వేధింపుల చట్టం ప్రకారం ఫిర్యాదు చేయ వచ్చు. ఒకరి ఫొటోను మార్ఫింగ్ చేసి వారి శరీరాలకు ముఖాన్ని అతికించి ఇబ్బంది కరంగా ఇంటర్నెట్‌లో షేర్ చేస్తున్న సంఘటనలలో సెక్షన్ 499 ప్రకారం ఫిర్యాదు చేయవచ్చు. నిందితుడికి రెండేళ్ల జైలు శిక్ష పడవచ్చు. ఒక మహిళను దౌర్జన్యంగా, బల ప్రయోగం వల్ల తన శరీరంపై ఉన్న దుస్తులను తీసివేసినా, ఆ వ్యక్తికి సెక్షన్ 354(బీ) ప్రకారం 3నుండి7 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. 13/2013 సవరణల చట్టం ద్వారా ఈ సెక్షన్ అదనంగా చేర్చబడింది. ఒక మహిళ, విద్యార్థినికి సంబం ధించిన రహస్య వ్యక్తిగత ఫొటోలు తీయడం, వీడియోలు తీసి వాటిని ఇతరులకు పంపించినా 354(సీ) సెక్షన్ కింద ఏడాది నుంచి మూడేళ్ల వరకు జైలు శిక్ష పడుతుంది. వ్యభిచారానికి, 18 ఏళ్లలోపు బాలికను కొనుగోలు చేసినా సెక్షన్ 373 ప్రకారం పదేళ్ల జైలుశిక్ష విధించడంతో పాటు జరిమానా విధిస్తారు. బాలికను వ్యభిచారానికి మారేందుకు ప్రోత్సహించినా, ప్రలోభ పెట్టినా సెక్షన్ 366(ఏ) కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా విధించ బడుతుంది. నిండు గర్భిణిని చంపాలనే ఉద్దేశంతో చేపట్టిన ఒక చర్య పర్యవసానంగా ఆమె చనిపోతే నేరస్థుడిపై సెక్షన్ 316 ప్రకారం ప్రాణహరణం కింద, నేరం మోప బడుతుంది. ఆమె మరణించడానికి బదులుగా గర్భంలోని శిశువు మరణిస్తే 10 ఏళ్ల వరకు జైలుశిక్ష పడుతుంది. ఒక బృందంలోని సభ్యులు ఒక మహిళపై లైంగిక దాడి చేసిన సందర్భాల్లోనూ వారిలో ప్రతి వ్యక్తి నేరానికి పాల్పడి నట్లే పరిగణించ బడుతుంది. సెక్షన్ 376–బీ కింద ప్రతి ఒక్కరికీ 20 ఏళ్లు తగ్గకుండా జీవితఖైదు శిక్ష విధిస్తారు. 13/2013 సవరణ చట్టం ద్వారా ఈ సెక్షన్ సవరించబడింది. స్త్రీ, బాలికను గానీ తన ఇష్టానికి వ్యతిరేకంగా ఓ వ్యక్తిని వివాహం చేసుకునేందుకు బలవంతంగా అంగీకరించాలని ఒత్తిడి తేవడం, ఆ స్త్రీని అపహరిస్తే బలవంతంగా వివాహం చేసుకునే సెక్షన్ 366 కింద పదేళ్ల జైలు శిక్షతో పాటు జరిమానా పడుతుంది. ఇలాంటి చట్టాల ఎన్నో గురించి మహిళలు అవగాహన కలిగి ఉండాలి. అలాగే సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ స్త్రీల పట్ల బాధ్యతగా ప్రవర్తించాలి. సాటి మనుషులుగా మహిళలకు సామాజిక బాధ్యతగా సహకరించాలి.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

**' ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...**

–ఎడిటర్

# రసవత్తరంగా వనపర్తి పోరు

- రసవత్తరంగా వనపర్తి పోరు
- మంత్రి నిరంజన్ రెడ్డి ఎదురీత
- గట్టి పోటీని ఇస్తున్న కాంగ్రెస్, బిజెపిలు
- కెసిఆర్ ఛరిష్మా, అభివృద్ధి గెలిపిస్తుందన్న నిరంజన్



**వనపర్తి,నవంబర్24 :** ఈ ఎన్నికల్లో వనపర్తిలో రసవత్తర పోరు జరిగే అవకాశం కనిపిస్తోంది. మంత్రి నిరంజన్ రెడ్డికి గతంలో ఉన్న సానుకూలత అంతగా లేదు. అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత అయనపైనా కనిపిస్తోంది. టిడిపికి చెందిన సీనియర్ నేత రావుల చంద్రశేఖర్ రెడ్డిని బిఆర్ఎస్‌లో చేర్చుకోవడం ద్వారా కొంత పరిస్థితి మెరుగు పర్చుకోవాలని చూశారు. అయితే పరిస్థితిలో మార్పు కానరావడం లేదు. కాంగ్రెస్ గట్టి పోటీని ఇస్తోంది. ఇక్కడ బీఆర్ఎస్ నుంచి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి పెద్దమందడి మాజీ ఎంపీపీ మేఘారెడ్డి, బీజేపీ తరఫున ఎన్ఆర్ఐ అనుజ్ఞరెడ్డి బరిలో నిలిచారు. నిజానికి మాజీమంత్రి చిన్నారెడ్డిని తొలుత కాంగ్రెస్ తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే మంత్రి ఓడించాలన్న సంకల్పంతో కాంగ్రెస్ చివరి నిముషంలో చిన్నారెడ్డిని తప్పించింది. వ్యతిరేకత తీవ్రం కావడంతో పదేండ్ల పాలనలో తమ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని చూసి మరోసారి గెలిపించాలని నిరంజన్ రెడ్డి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. అయితే, పార్టీలో గ్రూపులు, అసంతృప్తుల భయం ఆయనను వెంటాడుతోంది. మరోవైపు కాంగ్రెస్ హవా, ఆరు గ్యారంటీలతో పాటు మాజీ మంత్రి చిన్నారెడ్డి మద్దతుతో తాను విజయం సాధించడం ఖాయమని మేఘారెడ్డి ధీమాతో ఉన్నారు. బీఆర్ఎస్ నుంచి ఆఖరి నిమిషంలో కాంగ్రెస్‌లో చేరి టికెట్ సంపాదించిన మేఘారెడ్డికి...టికెట్ రాలేదని అసంతృప్తితో ఉన్న చిన్నారెడ్డి సహకరించక పోతే గెలుపు తీరం చేరడం కష్టమేనని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. బీజేపీ అభ్యర్థి అనుజ్ఞరెడ్డి మోదీ ఛరిష్మా గెలిపిస్తుం దన్న నమ్మకంతో ముందుకెళ్తున్నారు. సీఎం కేసీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా నిరంజన్ రెడ్డికి పేరు ఉంది. 2018లో తొలిసారి అసెంబ్లీలోకి అడుగు పెట్టిన ఆయన వనపర్తికి మెడికల్, జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్ లతోపాటు పలు విద్యాసంస్థలను తీసుకువచ్చానని చెప్తున్నారు. 30 ఏండ్లుగా వివాదాస్పదంగా మారిన వనపర్తి రోడ్ల విస్తరణ పనులను రూ.100 కోట్ల నిధులతో పూర్తి చేయించానని అంటున్నారు. ప్రభుత్వ పథకాలు, సీఎం రిలీఫ్ ఫండ్ అత్యధికంగా మంజూరు చేయించానని, గ్రామాల్లో బీఆర్ఎస్?కు ఎన్ని గ్రూపులున్నా తనను చూసి ఓటు వేయాలని కోరుతున్నారు. ద్వితీయ శ్రేణి నాయకుల మధ్య ఉన్న గ్రూప్ తగాదాలను ఏమాత్రం పట్టించు కోలేదన్న పేరుంది. ఒకరిద్దరి మాటే నడవడంతో మంత్రి తమను నిర్లక్ష్యం చేస్తున్నారని లీడర్లు అసంతృప్తితో ఉన్నారు. దీంతో కొందరు పార్టీకి దూరమయ్యారు. మంత్రితోపాటు ఆయన భార్య, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బాలకిష్టయ్య బిడ్డ వాసంతి అసంతృప్తులను బుజ్జగించే పనిలో పడ్డారు. మంత్రి వందల ఎకరాలు కొని ఫాం హౌస్ నిర్మించారని, భూకబ్జాలు చేశారని ఆయనపై ఆరోపణలు ఉన్నాయి.బీఆర్ఎస్ ను వీడి అనూహ్యంగా కాంగ్రెస్ లో చేరిన క్లాస్ వన్ కాంట్రాక్టర్, పెద్దమందడి ఎంపీపీ మేఘా రెడ్డి నెల రోజుల్లోనే కాంగ్రెస్ టికెట్ సాధించారు. మంత్రి నిరంజన్‌రెడ్డిపై వాడి వేడి విమర్శలు చేస్తూ గట్టి పోటీ ఇస్తున్నారు. అన్ని పనుల్లో నూ మంత్రి నిరంజన్‌రెడ్డి కమిషన్లు దండు కొని అవినీతికి పాల్పడ్డాడని, అక్రమ ఆస్తులు కూడబెట్టారని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రజల్లోకి తీసుకువెళ్తూ.. తనను గెలిపిస్తే పెద్ద జీతగాడిలా పనిచేస్తానని చెబుతున్నారు. బీఆర్ఎస్ అసంతృప్తులను, మంత్రి నిరంజన్ రెడ్డి వ్యతిరేకులను సమీకరిస్తూ ప్రచారాన్ని ఉధృతం చేశారు. నియోజకవర్గంలో మొదటి నుంచి కాంగ్రెస్ కు మంచి పట్టు ఉంది. ఇంతకుముందు ఇక్కడి నుంచి పోటీ చేసిన చిన్నారెడ్డి గెలిచి మంత్రిగా కూడా పని చేశారు. టీడీపీ, టీఆర్ఎస్ గాలిలోనూ ఆయన విజయం సాధించారు. ప్రస్తుత ఎన్నికల్లో టికెట్ దక్కించు కున్న మేఘారెడ్డికి చిన్నారెడ్డి సంపూర్ణ మద్దతు ఇస్తే విజయం నల్లేరుపై నడకే అని చెప్తున్నారు. చిన్నారెడ్డి వర్గం కలిసి పని చేస్తుందా లేదని అన్న అనుమానాలున్నా యి. బీజేపీ తరఫున వనపర్తికి చెందిన ఎన్ఆర్ఐ అనుజ్ఞ రెడ్డి గట్టి పోటీ ఇస్తున్నారు. ఈయన గత రెండు, మూడేండ్లుగా ఎన్నికల్లో పోటీ చేయడం కోసం గ్రౌండ్ ప్రిపేర్ చేసుకున్నారు. దీంతో యువత ఫాలోయింగ్ బాగా పెరిగింది. ఎప్పటికప్పుడు పార్టీకి నియోజకవర్గంలో పట్టున్న ప్రాంతాల్లో పర్యటి స్తూ క్యాడర్ లో ఉత్సాహాన్ని నింపుతున్నారు. ఇది అనుజ్ఞరెడ్డికి కలిసి వచ్చే అంశం. మోదీ ఛరిష్మా, బీజేపీకి క్రెడిట్ తో పాటు పలు స్థానిక సమస్యలపై ప్రచారం చేస్తూ తనను గెలిపించాలని కోరుతున్నారు. వనపర్తిలో మాదిగ సామాజిక వర్గాల ఓట్లు 46 వేల వరకు ఉన్నాయని, వర్గీకరణకు మోదీ మద్దతుతో అవన్నీ తనకే వస్తాయనే ధీమాతో ఉన్నారు. 2018లో బీజేపీ తరఫున పోటీ చేసిన కొత్త అమరేందర్ రెడ్డికి కేవలం 3,168 ఓట్లు రాగా ఈసారి పరిస్థితి తారుమారు చేస్తానని, గెలిచి చూపిస్తానని అనుజ్ఞరెడ్డి చెప్తున్నారు. ఆయనకు రాజకీయంగా అనుభవం లేకపోవడం మైనస్‌గా మారనుంది. బీజేపీలో సీనియర్లు సపోర్ట్ చేస్తారా లేదా అన్నది కూడా సందేహమే.



# అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కే ప్రజల పట్టం

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదు

## స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి

**కామారెడ్డి,నవంబర్24 :** తొమ్మిదిన్నరేళ్లుగా రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న పథకాలుబిఆర్ఎస్ మరోమారు విజయానికి నాంది కానున్నాయని స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అన్నారు. ఉమ్మడి జిల్లాలో బిఆర్ఎస్ దూసుకుపోతోందని, కాంగ్రెస్, బిజెపిలవి తాటాకు చప్పుళ్లేనని అన్నారు. తెలంగాణలో మరోమారు కెసిఆర్ హ్యాట్రిక్ కొట్టబోతున్నారని అన్నారు.అభివృద్ధిని చూసి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి ఓట్లు వేయాలని ఓటర్లను ఆయన కోరారు. కాంగ్రెస్ హయాంలో స్కాములు తప్ప అభివృద్ధి జరగలేదన్నారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేశామన్నారు.గత పాలనలో కాంగ్రెస్ రైతుల కళ్లలో కన్నీళ్లు తెప్పించిందని అన్నారు. వారంటీ లేని పార్టీ గ్యారెంటీలను ఎవరూ నమ్మ రన్నారు. గతంలో ఇల్లును, కుటుంబాన్ని వదిలేసి వలస వెళ్లిన వారి గురించి ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదని మండిపడ్డారు. నేడు సాగునీరు రావడంతో వలసలు వెళ్లిన వారందరూ వచ్చి తమ పనులు చేసుకుంటున్నారని చెప్పారు. రైతుల కళ్లలో ఆనందం చూస్తున్నామన్నారు. సంపూర్ణ అభివృద్ధి కోసం మరోసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను పోచారం కోరారు. అన్ని మండలాలతో పాటు పట్టణాన్ని అందంగా తీర్చిది ద్దామన్నారు. ఇంత అభివృద్ధి చేసిన బిఆర్ఎస్‌కు ఓటు వేయకుంటే జరిగిన అభివృద్ధిని విస్మరించినట్లేనని అన్నారు. కాంగ్రెస్ హయాంలో కరెంట్, తాగు, సాగునీరు కల్పించలేక పోయారని విమర్శించారు. 2014 కంటే ముందు కాంగ్రెస్ పాలన ఎలా ఉండేదో గుర్తు చేసుకోవాలని కోరారు. ప్రత్యే క రాష్ట్రంలోసాగునీరురావడంతోజోరుగా వ్యవసాయం సాగుతోందన్నారు.

# కామారెడ్డిపై ప్రధాన పార్టీల దృష్టి

## కామారెడ్డిపై ప్రధాన పార్టీల దృష్టి

## ప్రచారంలో జోరు పెంచిన కాంగ్రెస్, బిజెపిలు

## నేడు ప్రధాని మోడీ..రేపు రాహుల్ రాక

**కామారెడ్డి,నవంబర్24 :** అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గర పడడం తో ప్రచారం జోరందుకుంది. ప్రధానంగా కాంగ్రెస్ దూకుడు ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో దీనిని తట్టుకునేందుకు బిజెపి, బిఆర్ఎస్‌లు కూడా కాంగ్రెస్‌ను లక్ష్యంగా చేసుకుని ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ వారం రోజుల ప్రచారం మరింత కీలకం కానుంది. దీంతో ప్రధాన పార్టీ లు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. సిఎం కెసిఆర్ పోటీ చేస్తుండ డంతో కామారెడ్డికి ప్రాధన్యం పెరిగింది. ఇక్కడ కాంగ్రెస్, బిఆర్ఎస్‌లో ప్రచారంలో దూకుడు ప్రదర్శిస్తున్నాయి. ఈ క్రమంలో ఈ వారంలోనే ఇద్దరు అగ్రనేతలు వస్తున్నారు. జిల్లాలోని నాలుగు అసెంబ్లీ నియోజక వర్గాల్లో తమ పార్టీల అభ్యర్థుల ఓటర్లను ఆకర్షించే పనిలో పడ్డారు. కామారెడ్డిలో గెలుపును బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు ప్రతిష్టా త్మంగా తీసుకున్నాయి. ఇక్కడ కేసీఆర్, రేవంత్‌రెడ్డి పోటీ చేస్తుండడంతో ఏ పార్టీ గెలుస్తుందన్న దానిపై రాష్ట్రవ్యాప్తంగా ఆసక్తి ఉంది. ఈ పరిస్థితుల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు పోటాపోటీగా విస్తృతంగా ప్రచారం చేస్తున్నా యి. ఈ నెల 25న ప్రధానమంత్రి నరేంద్రమోదీ కామారెడ్డికి వస్తున్నారు. బీజేపీ అభ్యర్థి కాటిపల్లి వెంకటరమణారెడ్డికి మద్దతుగా జిల్లా కేంద్రంలోని డిగ్రీ కాలేజీ గ్రౌండ్‌లో నిర్వహించే ఎన్నికల సభలో ఆయన పాల్గొంటారు. ఇందుకోసం బిజెపి భారీగా ఏర్పాట్లు చేసింది. 26న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ సైతం కామారెడ్డికి రానున్నారు. కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్‌రెడ్డికి మద్దతుగా నిర్వహించే ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొంటారు. ఇప్పటికే బీఆర్ఎస్ తరఫున ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద సభలో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పాల్గొన్నారు. నియోజకవర్గ కేంద్రంతో పాటు, మండల కేంద్రాల్లో నిర్వహించిన మీటింగ్స్, రోడ్డు షోల్లో కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్‌రెడ్డి కూడా భిక్కనూరు, రాజంపేట మం డలాల్లో కార్నర్ మీటింగ్స్‌లో పాల్గొన్నారు. ప్రచారం చివరి రోజు ఈనెల 28న జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రోడ్‌షోలు నిర్వహించనున్నట్లు ఆయా పార్టీల ప్రతినిధులు తెలిపారు. బీఆర్ ఎస్ తరఫున ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్‌తరఫున రేవంత్ రెడ్డి, బీజేపీ తరఫున ఆ పార్టీ ముఖ్య నేతలు రోడ్‌షోకు రానున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. ఎల్లారెడ్డి, జుక్కల్ నియోజకవర్గాల్లో బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్‌పార్టీల అభ్యర్థుల తరఫున ఆ పార్టీల ముఖ్యనేతలు రోడ్‌షోలు, కార్నర్‌మీటింగ్స్‌లకు హాజరుకానున్నారు. ఈ వారంలో జుక్కల్‌నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో ఉంటుందని ఆ పార్టీ నేతలు తెలిపారు. బీజేపీ తరఫున ప్రచారం చేయడానికి జుక్కల్ నియోజకవర్గానికి ఈటెల రాజేందర్ రానున్నారు. మొత్తంగా ఇక్కడ కేసిఆర్,రేవంత్ రెడ్డిలు పోటపడడంతో ఎన్నిక రసవత్తరంగా మారింది.

prajamantalau daily pages (25-11)_times of varha main (13-2).qxd 11/25/2023 5:13 AM Page 4



## కార్తీక శుక్రవారం పురస్కరించుకొని నాగదేవత భూ లక్ష్మమ్మ ఆలయంలో పూజలు



**నారాయణ ఖేడ్ నవంబర్ 24 (ప్రజామంటలు):** సంగారెడ్డి జిల్లా నారాయణ ఖేడ్ మండలంలోని రుద్రారం గ్రామ శివారులోని కార్తిక శుక్రవారం పురస్కరించుకొని రుద్రారం గ్రామ శివారులలో నాగదేవత భూ లక్ష్మమ్మ ఆలయంలో అడివెయ్య స్వామి ఆధ్వర్యంలో హనుమ రెడ్డి మోహన్ రెడ్డి, సంగమేశ్వర్ భక్తులకు గోత్రనామాలతో భక్తులకు ప్రత్యేక పూజలు చేశారు. అమ్మవారి దర్శనం కొరకు వివిధ గ్రామాల నుంచి భక్తులు, అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

### పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్



**రేగోడు నవంబర్ 24 (ప్రజామంటలు):** కారు గుర్తుకు ఓటు వేసి క్రాంతి కిరణ్ ను ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపించాలని పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ అన్నారు. శుక్రవారం కొత్వానపల్లి, రేగోడు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి క్రాంతి కిరణ్ భారీ మెజారిటీతో గెలిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రవీందర్, బిఆర్ఎస్ పార్టీ రేగోడు గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, మాజీ కోఆప్షన్ మొయిజుద్దీన్, నాయకులు కృష్ణ మూర్తి యాదవ్, రాధా కిషన్ గుప్త, గొల్ల శేఖర్, రాజు కమల్, బాబా మునిరోద్దీన్ సల్మాన్, అమృత్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## టీమ్ జెఎస్ఆర్ సభ్యులు పార్టీ మారారంటూ వస్తున్న వార్తలను ఖండించిన టీమ్ సభ్యులు



**చిగురుమామిడి నవంబర్ 24 (ప్రజామంటలు):** బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వృక్ష ప్రసాదదాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి అనుచరులు టీమ్ జెఎస్ఆర్ సభ్యులు పార్టీ మారారంటూ వస్తున్న వార్తల పై వారు తీవ్రంగా ఖండించారు, టీమ్ జెఎస్అర్ నియోజకవర్గంలో పేద వారికి సహాయం కోసం పార్టీలకు కుల మతాలకు అతీతంగా ఏర్పాటు చేయడం జరిగిందని, ఆలోచన విధానం, వారి యొక్క సేవ గుణం చూసి నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ స్థాయి నుండి వేల మంది సభ్యులుగా వున్నారని, ఒకరు ఇద్దరు ఇతర పార్టీలో చేరితే వచ్చే నష్టం ఎం లేదని, దీన్ని చూసి ఇతర పార్టీలుఅనుచరులు పార్టీ మారుతున్నారని తప్పుడు వదంతులు సృష్టిస్తే ఊరుకునేది లేదని వారు హెచ్చరించారు. టీమ్ జెఎస్అర్ ద్వారా నియోజకవర్గంలో పార్టీలతో, ఎన్నికలతో సంబంధం లేకుండా నిరంతరం సేవ కార్యక్రమాలు కొనసాగిస్తామని వారు తెలిపారు. కష్టాల్లో వువున్న పేద ప్రజలను ఆదుకోవడమే టీమ్ జెఎస్ఆర్ కర్తవ్యం అని అన్నారు.

## ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి

### కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర



**జగిత్యాల నవంబర్ 24 (ప్రజామంటలు):** ఈ నెల 30న జరుగనున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్ర సూచించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని అతిథి గృహంలో కేంద్ర ఎన్నికల పరిశీలకులు బసవ రాజేంద్రను తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు కలిసి పుష్పగుచ్చం అందించి వృద్ధులు, దివ్యంగులకు హోమ్ ఓటింగ్ సౌకర్య కల్పనకు కృతజ్ఞతలు తెలిపారు. సీనియర్ సిటిజెన్లకు, దివ్యంగులకు ప్రత్యేక క్యూ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా కేంద్ర ఎన్నికల పరిశీలకులు మాట్లాడుతూ.... జిల్లాలో 80 ఏళ్ళు పై బడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్న దివ్యంగులు ఎన్నికల కమిషన్ కల్పించిన హోమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించు కోవడాన్ని అభినందించారు. పోలింగ్ రోజున సైతం వృద్ధులు, దివ్యంగులు నేరుగా వోటింగ్ సౌకర్యం పొందవచ్చని, అలాగే జిల్లా సీనియర్ సిటీజేన్స్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా సూచనల మేరకు ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించు కోవాలని, హోమ్ ఓటింగ్ పై అవగాహన కల్పించడంపై అసోసియేషన్ అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,వారి సంఘ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో లైజన్ అధికారి ఎం.డి. వకీల్ , సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్, కార్యదర్శి గౌరిశెట్టీ విశ్వనాథం, ఉపాధ్యక్షుడు ఎం.డి. యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పి. అశోక్ రావు, సయ్యద్ యూసుఫ్, ఎం.డి. ఎక్బాల్, బొల్లం విజయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే సంక్షేమ రాజ్యం



**కోరుట్ల నవంబర్ 24 (ప్రజామంటలు):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలందరికీ ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించడంతోపాటు ప్రతి ఇంటికి ఉచితంగా 200 యూనిట్ల వరకు విద్యుత్తు సరఫరా చేస్తామని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్ తెలిపారు. కథలాపూర్ మండలం గంభీర్ పూర్, తాండ్రియాల, సిరికొండ, కథలాపూర్, ఇప్పపల్లి, పోతారం గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన ప్రజలను ఉదేశించి మాట్లాడారు. కేసీఆర్ మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని అన్నారు. వేములవాడ ను గత కొన్ని సంవత్సరాలుగా అగ్రవర్ణాల పాలిస్తున్నారు అని ఒక బీసీ బిడ్డగా మీ ముందుకు వస్తున్నాని అన్నారు. 14 సంవత్సరాలుగా అధికారం లేకున్నా మీ మధ్య ఉంటున్నా పేదలకు భూములు ఇవ్వాలన్న, ఇండ్లు కట్టించలన్నా, మన పొలాలకు నీళ్ళు రావాలన్నా, మన బిడ్డలకు ఉద్యోగాలు రావాలన్నా, పరిశ్రమలు ఏర్పాటు జరగాలన్న రావాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి సిరికొండ తక్కలపల్లి బ్రిడ్జి నిర్మాణం చెయ్యకుండా కాలయాపన చేశారు..కథలపూర్ మండల పరిధిలో ఉన్న సమస్యలు గాలికి వదిలేసి విదేశాల్లో విలసాల్లో మునిగి తేలారు. ఈ అసమర్ధల పాలనలో వర్షాలు పడితే కథలాపూర్ మండలంలోని మోడల్ స్కూల్ కు వెళ్లలేని దుస్థితి. కథలాపూర్ మండల రైతాంగం మేలు కోసం ఆనాడు వరద కాలువ కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. కాంగ్రెస్ హయాంలో నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లు తప్ప కొత్తగా పేదలకు ప్రభుత్వం ఇళ్లు మంజూరు చేసిందా అని ప్రశ్నించారు. ఇళ్లు లేని నిరుపేదలకు తమ ప్రభుత్వం వచ్చాక అర్హులైన ప్రతి నిరుపేదకు ఇళ్ళను నిర్మించి ఇస్తామని, క్వింటాల్ ధాన్యానికి రూ. 2500 ఇస్తామని అన్నారు. పదేళ్లలో సీఎం కేసీఆర్ వంట గ్యాస్ ధర తగ్గించలేదని తాము అధికారంలోకి రాగానే సిలిండర్ ధర రూ.500 కే ఇస్తామని చెప్పారు. భార్యాభర్తలకు ఇద్దరికి పింఛన్ ఇస్తామన్నారు. నాలుగు సార్లు ఓడిన బీసీ బిడ్డగా తనకు ఒకసారి అవకాశం ఇచ్చి 'హస్తం' గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆయన ప్రజలను అభ్యర్ధించారు.

**ఈ ఎన్నిక బడుగు బలహీన వర్గాలకు దొరల మధ్య జరుగుతున్న ఎన్నిక**

**బిఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను కలవాలంటే మనకు అందుబాటులో ఉండరు**

**మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం**

**కేసీఆర్ మాయమాటలను నమ్మద్దు**

**కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్**

## హోమ్ ఓటింగ్ కు శ్రీకారం

### హైదర్ పల్లిలో నివాసము నుండే ఓటు హక్కు వినియోగించుకున్న వృద్ధులు





**జగిత్యాల నవంబర్ 24 (ప్రజామంటలు):** వృద్ధులు, దివ్యాంగులు తమ ఇండ్ల నుంచే ఓటు వేసేందుకు ఎన్నికల సంఘం అవకాశాన్ని కల్పించిన సంగతి తెల్సిందే. దేశంలో ఇలాంటి అవకాశాన్ని కల్పించడం ఇదే తొలిసారి. ఈసీ ఆదేశాల మేరకు అధికారులు శుక్రవారం జగిత్యాల నియోజకవర్గంలో ఈ ప్రక్రియను ప్రారంభించారు. 28 పోలింగ్ బృందాలతో నియోజకవర్గంలో 449 మంది 80 ఏండ్లు పైబడిన వృద్ధులు, వికలాంగుల ఇండ్ల వద్ద ఓటింగ్ చేపట్టారు. ఉదయం 7 గంటలకల్లా సంబంధిత హోమ్ ఓటింగ్ పోలింగ్ అధికారులు, సిబ్బంది ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయంకు చేరుకున్నారు. నియోజకవర్గంలోని 449 మంది ఓటు హక్కు వినియోగించుకోవడానికి అవసరమైన ఎన్నికల సామాగ్రితో పాటు, వీడియోగ్రాఫర్, పోలీసు సిబ్బంది తో కలిసి వారికి నిర్దేశించిన ప్రాంతాలకు తరలి వెళ్లారు. అత్యంత పకడ్బందీగా సాగిన ఈ ప్రక్రియను నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి (ఆర్వో) నర్సింహమూర్తి పరిశీలించారు. ఇందులో భాగంగా జగిత్యాల మండలం హైదర్ పల్లిలో ఎన్నికల మాస్టర్ ట్రైనర్, పోలింగ్ అధికారి పడాల తిరుపతి ఆధ్వర్యంలో 90 సంవత్సరాల వృద్ధురాలు లైశెట్టి లచ్చవ్వ తన కోడలు గంగవ్వ సహాయంతో నియోజకవర్గంలో మొట్ట మొదటి ఓటును వేయగా, 92 సంవత్సరాల వృద్ధుడు ఆకుల నడిపి గంగారాం తన మనుమడి (కంపెనీయన్) సహకారంతో తన ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా వృద్ధులు ఓటు వేయడంలో తోడు ఉన్నవారి కుడి చేతి వేలుకు అధికారులు ఇంకు గుర్తు ఉంచారు. దీంతో వృద్ధులు ఓటుకు తోడున్న వారి ఓటు వేసేటప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదు. ఈ కార్యక్రమంలో శ్రీధర రాజశేఖర్ బిఎల్ఓ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్లలో కాంగ్రెస్ కార్నర్ మీటింగ్



**కోరుట్ల నవంబర్ 24 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గంలో పట్టణంలో కల్లూరు రోడ్డు 13వ వార్డ్ లో, వెంకటేశ్వర స్వామి ఆలయం ఏరియా 31వ వార్డ్ లో, కాంగ్రెస్ కార్నర్ మీటింగ్, ప్రసంగించిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావు. ఎమ్మెల్యే అభ్యర్థి మాట్లాడుతూ.... ఎస్సీ ఎస్టీ మైనారిటీలకు అండగా ఉంటానని నర్సింగ్ రావు తెలిపారు. కెసిఆర్ ని నమ్మి గెలిపించారు ఏం చేశారని చెప్పి ఆయనను కేసీఆర్ నిలదీశారు. పట్టణంలో ఎ నిరుద్యోగులకు ఏమైనా ఉద్యోగం వచ్చిందా కరెంట్ బిల్లులు పెంచడం, మహిళలకు పెన్షన్ ఇవ్వకపోవడం. పట్టణంలో నేను రెండుసార్ల పోటీ చేసి ఓడిపోయాను ఇప్పుడు ఈ సంవత్సరం కూడా పోటీ చేస్తున్నాను కెసిఆర్ ని ఒడిపించాలి, నన్ను గెలిపించాలని అక్కడున్న ప్రజలను ఎమ్మెల్యే అభ్యర్థి కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం లోకి రాగానే ప్రతి ఒక్క అమ్మాయికి మహాలక్ష్మి పథకం ద్వారా 2500?, పెళ్లి చేసిన ప్రతి అమ్మాయికి లక్ష రూపాయలు, తులం బంగారము, కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వడం జరుగుతుంది. కరెంటు బిల్లులు చార్జీలు పెంచుతుంటే కరెంటు కట్ చేయడం జరుగుతుంది. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి రెండు వందల యూనిట్లు ఫ్రీ ఉచిత విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని చెప్పి తెలిపారు. మహిళలకు ప్రభుత్వం ఉచిత ప్రయాణం చేయవచ్చు, ప్రతి కుటుంబానికి ఎవరు ఉన్నా వృద్ధులు కావచ్చు ఉంటది మహిళా కావచ్చు ప్రతి మహిళకు 4000 చొప్పున పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ప్రతి కుటుంబానికి ఇల్లు లేని కారణంగా ఇందిరమ్మ ఇల్లాలు కట్టిస్తామని తెలిపారు. ఇంటి స్థలం ఉన్న వారి కూడా ఐదు లక్షల పథకాలను అమలు అయ్యేలా సోనియమ్మ అని చెప్పి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రాగానే ఎన్నో పథకాలు జరిగేలా చూస్తానని చెప్పి ఎమ్మెల్యే అభ్యర్థి ప్రజలకు తెలిపారు. జై కాంగ్రెస్ జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు చేశారు.

## పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ రావాలి

### కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మ్యాకమళ్ళ అశోక్



**జమ్మికుంట నవంబర్ 24 (ప్రజామంటలు):** పేదల బతుకులు మారాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరుతూ జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో శుక్రవారం జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మ్యాక మల్ల అశోక్ ఆధ్వర్యంలో ఇంటింటా కాంగ్రెస్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను ఇంటింటా పరిచయం చేస్తూ మన బ్రతుకులకు భరోసా కాంగ్రెస్ పార్టీ అని చేతి గుర్తుపై ఓటు వేసి మీ భవిష్యత్తును మార్చుకోవాలని, నిరంకుశ రాచరిక టిఆర్ఎస్ పాలనను అంతమొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మడిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షుడు మహమ్మద్ ఫయాజ్, నాయకులు ఖలీం, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



జగిత్యాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఆఫీస్ రాయికల్ గ్రామంలో మాజీ మంత్రి జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ "జి రాజేష్ గౌడ్" రాయికల్ మున్సిపల్ చైర్మన్ "మోర హనుమాండ్లు" ని కలిసి మాటముచ్చట జరిగింది. ఈసారి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో జగిత్యాల నియోజకవర్గం అసెంబ్లీ నాయకుడు డాక్టర్ సంజయ్ కుమార్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుకున్నారు.

## కిషన్ రావుపేటలో గడప గడప ప్రచారం..



**వెల్గటూర్ నవంబర్ 24 (ప్రజామంటలు):** వెల్గటూర్ మండలం కిషన్ రావుపేట గ్రామంలో మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూదరి రమేష్ ఆధ్వర్యంలో గడపగడప ప్రచారం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను వివరిస్తూ ధర్మపురి నియోజకవర్గ అభ్యర్థి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఓటు వేసి గెలిపించవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు దుంపట సత్యం, సీనియర్ నాయకులు సప్ప తిరుపతి, నైనాల సత్తయ్య, దుర్గయ్య, రాకేష్, ర్యాంకి, కళ్ళు చంద్రయ్య, సంతోష్, పోచయ్య, కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఇందుర్తి గ్రామంలో ప్రభాకర్ సేవలు మరువలేనివి



### చందాలతో అంతక్రియలతో పాటు, దశదినకర్మ నిర్వహించిన గ్రామస్తులు

**చిగురుమామిడి నవంబర్ 24 (ప్రజామంటలు):** చిగురు మామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన మేడిశెట్టి అలియాస్ మేర ప్రభాకర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శుక్రవారం గ్రామంలో ఘనంగా దశదినకర్మ నిర్వహించారు. గ్రామంలోని ఒకటో వార్డుకు చెందిన ప్రభాకర్ చిన్నతనం నుండి చదువులో చాలా హుషారుతోపాటు వాలీబాల్ తదితర ఆటలలో మెరుగైన ఆటగాడిగా జిల్లాలోని గుర్తింపు పొంది పలు అవార్డులను సైతం సొంతం చేసుకున్నాడు తనకంటూ ఉండడానికి సైతం ఇల్లు కూడాలేకపోవడంతో పాటు తల్లిదండ్రులు సైతం మరణించారు ఎవరు కూడా తనకు లేకపోవడంతో జీవించడానికి తన వృత్తి అయిన మేర వృత్తి చేస్తూ ఆసరా పింఛన్ తో గ్రామంలో జీవనం గడుపుతూ ఉండేవాడు ఇటీవల అనారోగ్యంతో హైదరాబాదులో ప్రభుత్వ ఆసుపత్రి మరణించడంతో తనకు ఎవరూ లేనిది గమనించిన ఒకటవ వార్డు సభ్యుడు చెల్పూరి విష్ణుమాచారి గ్రామంలోని స్థానిక వాట్సాప్ గ్రూపులలో ప్రభాకర్ మరణించిన వార్త తెలుపుతూ దహన సంస్కారాలకు ఎవరికి తోచినంత వారు సహాయం చేయాలని తెలపడంతో గ్రామస్తులే కాకుండా స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ రూ.5000లతో పాటు వాట్సాప్ మిత్రులు తదితర పార్టీల నాయకులు ప్రజాప్రతినిధులు 50 వేల రూపాయల వరకు విష్ణుమాచారికి ఫోన్ పే చేయడం జరిగింది. వెంటనే గ్రామస్తులు ప్రభాకర్ అంతక్రియలను గ్రామంలో ఘనంగా నిర్వహించి దశ దినకర్మను సైతం పెద్ద ఎత్తున నిర్వహించి మహా అన్నదానం నిర్వహించారు. ప్రభాకర్ కు ఎవరూ లేకున్నా మేమున్నామంటూ వాట్సాప్ ద్వారా డబ్బులు పంపించిన గ్రామస్తులకు మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అందే స్వరూప స్వామి ఎంపీటీసీ అందే స్వప్న, చిన్న స్వామి, ఉప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్యులు విష్ణు, డాక్టర్ శ్రీను, ఎస్ కే సిరాజ్, లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సీనియర్ జర్నలిస్టు గాదె రఘునాథ్ రెడ్డి, నాయకులు కంది రాజశేఖర్ రెడ్డి, కంతాల శ్రీనివాస్ రెడ్డి, బుర్ర రవీందర్ ఆకుల మొగిలి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

prajamantalau daily pages (25-11)_times of varha main (13-2).qxd 11/25/2023 5:13 AM Page 5



# చైనా న్యుమోనియా కేసులతో శ్వాసకోశ సమస్య

## పెరుగుతున్న కేసులతో అప్రమత్తమైన భారత్



**న్యూఢిల్లీ,నవంబర్27:** చైనాలో చిన్నారుల్లో న్యుమోనియా కేసులు పెరుగుతుండటాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని ఒక ప్రకటనలో తెలిపింది. చైనాలో చిన్నారుల్లో న్యుమోనియా కేసులు పెరుగుతుండటాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. ఆ దేశంలో అక్టోబరులో బయటపడిన ఏవియన్ ఇన్ఫ్లూయెంజాతో పాటు తాజాగా బయటపడుతున్న న్యుమోనియా కేసుల వల్ల భారతీయులకు తక్కువ ప్రమాదం ఉందని స్పష్టం చేసింది. ఎటువంటి పరిస్థితినైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ఆధారంగా, గత కొన్ని వారాలుగా చైనాలో శ్వాసకోశ సమస్యల కేసులు పెరుగుతున్నట్లు గుర్తించామని వెల్లడించింది. 2 వైరస్ కేసులపై చైనా అక్టోబరులో ప్రపంచ ఆరోగ్య సంస్థకు నివేదించిందని కేంద్రం తెలిపింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ దగ్గర ఉన్న వివరాల ప్రకారం 2 వైరస్ వల్ల మరణాలు సంభవించే అవకాశం చాలా తక్కువని వివరించింది. కొవిడ్? అనంతరం వైద్య రంగంలో కీలక మార్పులు తీసుకువచ్చామని.. మౌలిక సదుపాయలను పెంచామని చెప్పింది. వన్? హెల్త్? అనే విధానంతో ముందుకు వెళ్తున్నామని తెలిపింది. వీటితో పాటు వ్యాధులను గుర్తించడానికి నిఘా వ్యవస్థను ఏర్పాటు చేశామని పేర్కొంది మరోవైపు చైనాలో చిన్నారుల్లో న్యుమోనియా కేసులు పెరుగుతుండటంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ అప్రమత్తమైంది. కేసులకు సంబంధించిన సమాచారం అందించాలని ఆ దేశాన్ని కోరినట్లు వెల్లడించింది. అలాగే, ఈ జబ్బు వ్యాప్తి చెందకుండా చైనా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. బహిరంగ ప్రదేశాల్లో మాస్కులు ధరించాలని చెప్పింది. ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అక్కడి అధికారులను కోరింది. చైనాలో ఇన్ఫెక్షన్, శ్వాస సంబంధిత సమస్యలు, జ్వరం వంటి లక్షణాలతో వందలాది మంది చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారని ప్రపంచవ్యాప్తంగా వ్యాధుల వ్యాప్తిని పరిశీలించే ప్రోమెడ్ అనే సంస్థ బయటపెట్టింది. బుధవారం అనారోగ్యానికి గురైన చిన్నారులతో బీజింగ్, లియనోనింగ్ ప్రాంతాల్లోని ఆస్పత్రులు నిండిపోయాయని ఆ సంస్థ పేర్కొంది. దగ్గు లేకపోయినా ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్, శ్వాస సంబంధిత ఇబ్బందులు, జ్వరం వంటి లక్షణాలతో చిన్నారులు ఆస్పత్రుల్లో చేరుతున్నారని తెలిపింది. ఒకేసారి వందల మంది పిల్లలు అనారోగ్యానికి గురికావడం అసాధారణ విషయమని.. ఈ జబ్బు ఎప్పుడు, ఎలా పుట్టుకొచ్చిందో స్పష్టత లేకపోయినా.. పాఠశాలలోనే వ్యాప్తి చెంది ఉండొచ్చని ప్రోమెడ్ సంస్థ పేర్కొంది. అలాగే పెద్దలు ఈ వ్యాధికి గురయ్యారా లేదా అన్న విషయాన్ని కూడా వెల్లడించలేదు. మరో మహమ్మారిగా ఇది మారుతుందా అన్నది ఇప్పుడే చెప్పలేమని వివరించింది.

## కథాకథనంలో లోపించిన బలం

### రొటీన్‌గా సాగిన ఆదికేశవ్ ప్రయాణం

ఉప్పెన సినిమాతో హిట్ అందుకున్న వైష్ణవ్ తేజ్ తర్వాత సినిమాలన్నీ పెద్దగా హిట్ అందుకోలేదు. తాజాగా ఇప్పుడు ఆదికేశవ్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. బాలు (వైష్ణవ్ తేజ్) అల్లరి చిల్లరిగా తిరిగే ఒక మంచి యువకుడు, అతనికి చిన్నపిల్లల మీద అత్యాచారాలు ఎవరైనా చేసినా, ఆడపిల్లలని ఎవరైనా ఇబ్బంది పెట్టినా ఊరుకునే మనస్తత్వం కాదు. అతని తల్లిదండ్రులు (రాధిక శరత్ కుమార్, జయప్రకాశ్) అతన్ని వుద్యోగం చెయ్యమని బతిమాలుతూ వుంటారు, వాళ్ళ కోరిక కాదనలేక ఒక కాస్మొటిక్స్ కంపెనీ కి అప్లై చేస్తాడు. ఆ కంపెనీ సీఈవో చిత్ర (శ్రీ లీల) బాలుని ఇంటర్వ్యూకి చేసి అతను బెస్ట్ అని సెలెక్ట్ చేస్తుంది. తరువాత బాలు వ్యక్తిత్వం చిత్రకు నచ్చి, ఇద్దరూ ప్రేమలో పడతారు. చిత్ర పుట్టినరోజు నాడు, ఆమె తండ్రి అదే కంపెనీ లోనే పనిచేస్తున్న ఇంకొక యువకుడికి చిత్రని ఇచ్చి పెళ్లి చేయాలని ప్రకటన చేసేస్తాడు. అదే వేడుకలో బాలుకు వార్నింగ్ ఇవ్వడానికి కొంతమంది రౌడీలను కూడా పిలిపిస్తాడు. అదే సమయంలో రాయలసీమకు చెందిన ఎమ్మెల్యే మహా కాళేశ్వర్ రెడ్డి (సుమన్) అన్నయ్య (తనికెళ్ళ భరణి) వచ్చి బాలుని అత్యవసరంగా రాయలసీమ తీసుకొని వెళతాడు. ఇదిలా ఉండగా బ్రహ్మపురంలో చెంగారెడ్డి (జోజు జార్జి) అనే అతను అక్రమంగా మైనింగ్ చేయిస్తూ పిల్లలచేత పనులు చేయిస్తూ ఉంటాడు. అతన్ని అడ్డుకునేవాళ్ళందరినీ చంపేస్తూ ఉంటాడు. హైదరాబాదులో కాస్మొటిక్ కంపెనీలో పనిచేసే బాలుకి రాయలసీమకి ఏంటి సంబంధం? బాలు పేరు రుద్రా కాళేశ్వర్ రెడ్డి గా ఎందుకు మారింది? చెంగారెడ్డి, బాలు ఎలా కలుసుకున్నారు, అసలు బాలు నేపథ్యం ఏంటి? ఇవన్నీ తెలియాలంటే 'ఆదికేశవ' సినిమా చూడాల్సిందే. దర్శకుడు శ్రీకాంత్ రెడ్డి తన మొదటి సినిమా వ్యాపారాత్మకమైన విలువలతో కూడిన కథని ఎంచుకున్నాడు. ఈ సినిమా ప్రచార చిత్రాలు చూస్తేనే అది అర్థం అవుతుంది. అతను ప్రచార చిత్రంలో చెప్పినట్టుగానే ఈ సినిమా కథ మొదటి నుండీ కేవలం కథానాయకుడిని ఒక మాస్ అవతార్ లో చూపించడానికి అన్నట్టుగా సాగుతుంది. అంబులెన్స్ కి దారివ్వకుండా ఒక రౌడీ రోడ్డు మధ్యలో పుట్టినరోజు కేక్ కట్ చెయ్యాలనుకోవటం, కథానాయకుడు అతన్ని కొట్టి అంబులెన్స్ కి దారి చూపించటంతో అతని మాస్ మొదలవుతుంది. బాగానే వుంది కానీ, దర్శకుడు కథ మీద కొంచెం దృష్టి పెట్టి ఉంటే బాగుండేది. ఎందుకంటే సినిమా సన్నివేశాలు ఏమి జరగబోతాయి అనేవి చాలా సులువుగా ప్రేక్షకులకి అర్థం అయిపోతూ ఉంటాయి. కథానాయకుడు సినిమా కథానాయకురాలి వెనకాల 'మేడం మేడం' అంటూ తిరగటం మనం ఎక్కడో విన్నట్టుంది కదా.

## 'గురువార ఏకాదశి' ఉద్యాపన మహోత్సవము



**జగిత్యాల నవంబర్ 24 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణంలో వాసవి మాత ఆలయంలో శుక్రవారం "గురువార ఏకాదశి " ఉద్యాపన మహోత్సవము అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాతలు విశేష సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం గురువారం ఏకాదశి కార్యక్రమములో భాగంగా తర్పణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గోపూజతోపాటు కార్తీకదీపం దానాలను బ్రాహ్మనోత్తములకు అందజేశారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదము, అన్న ప్రసాదం వితరణ చేశారు. వైదిక క్రతువులను ఆలయ ప్రధాన అర్చకులు సిరిసిల్ల భాస్కర్ శర్మ, రామశర్మ ,శ్రీధర్ రమణ శర్మ, గణపతిశర్మ, మహేష్ తదితరులు నిర్వహించారు. శ్రీ లక్ష్మీ నారాయణ అష్టోత్తరము, మంగళహారతి మంత్రపుష్పంతో కార్యక్రమం ముగిసింది. శ్రీ లక్ష్మీనారాయణ నామస్మరణతో ఆలయమంతా మారుమోగింది.

## కాంగ్రెస్ పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు



**వెల్గటూర్ నవంబర్ 24 (ప్రజామంటలు):** వెల్గటూర్ మండలం కొత్తపల్లి, స్థంభంపెల్లి గ్రామంలో ధర్మపురి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్ కుమార్ అధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ కి చెందిన యాగండ్ల గంగయ్య, యాగండ్ల మల్లేశం, పలువురు యువకులు మహిళలు సుమారు 50 మంది కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ.... గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ పార్టీ ఎటువంటి అభివృద్ధి చేయలేదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే "ఆరు గ్యారంటీలను" అమలు చేసి అన్ని వర్గాలకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మెరుగు మురళి, ఎలుక రాజు, సర్పంచ్ గెల్లు శేఖర్, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గండ్ర శ్రీకాంత్ రావు, సందీప్ రెడ్డి, గుమ్ముల వెంకటేష్, అజయ్, కాంగ్రెస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## అబివృద్ది చేసిన బిఆర్ఎస్ ను ఆశీర్వదించండి

### ధర్మపురి బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్



**వెల్గటూర్ నవంబర్ 24 (ప్రజామంటలు):** తెలంగాణా రాష్ట్రం సాధించుకొని సిఎం కెసిఆర్ నేతృత్వంలో గత పదేళ్లుగా రాష్ట్రాన్ని అన్నిరంగా ల్లో అభివృద్ధిపథంలో నడిపిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వానికి రాబోయె ఎన్నికల్లో ప్రజలు మరోసారి ఓట్లేసి ఆశీర్వదించాలని దర్మపురి బి ఆర్ ఎస్ అభ్యర్థి మంత్రి కొప్పుల ఈశ్వర్ కోరారు. సోమవారం వెల్గటూర్ మండలం మొకట్రావుపేట ముత్తునూరు లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని ఓట్లు అభ్యర్థించారు. కాంగ్రెస్ చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని, గతంలో వారు అదికారంలో ఉన్నప్పుడు చెసిందేమి లేదని, రేవంత్ రెడ్డి రైతులకు మూఉడు గంటల కరెంటు సరిపోతుందని చెబుతున్నారని, 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ కావాలా? కాంగ్రెస్ 3 గంటల కరెంటు కావాలా? ప్రజలు తెల్చుకోవాలని కొప్పుల పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తె రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ సుధారాణి, పత్తిపాక వెంకటేష్, గోలి రత్నాకర్, యాగండ్ల తిరుపతి, పొనుగోటి రాంమోహన్ రావు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.







**జగిత్యాల జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో ఇంటి వద్దనే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు ను వినియోగించుకున్న వయో వృద్దులు. హెూం ఓటింగ్ సరళిని గమనించిన జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాష, ఎన్నికల పరిశీలకులు హెచ్. బసవ రాజేంద్ర**

### ధర్మపురి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా

## కోటీశ్వరులతో పోటీ పడుతున్న కూటికి లేని స్వతంత్ర అభ్యర్థి



**గొల్లపల్లి నవంబర్ 24( ప్రజామంటలు):** ధర్మపురి నియోజకవర్గంలోని గొల్లపల్లి మండలంలో స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి లో ఉన్నటువంటి వారు దళితులు కాదు ధైర్యవంతులని చెప్పడం జరుగుతుంది. ఎందుకంటే డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలోని మన అందరి కోసం ఓటు హక్కు కల్పించడం జరిగింది. దానితోపాటు రిజర్వేషన్ కల్పించడం జరిగింది. దానితోపాటు ప్రతి ఒక్కరికి తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, చదువుకోడానికి బడి, మన ఆరోగ్యం కోసం హాస్పిటల్ కావాలని చదువుకున్న వారికి ఉపాధి కల్పించాలని రాజ్యాంగంలో రాయడం జరిగింది. మనం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని పక్కనపెట్టి ఓటును అమ్ముకొని రాజకీయ నాయకుల చేతుల్లో 5 సంవత్సరాలు బానిసలుగా బతుకుతున్నాం. డబ్బుకు మద్యానికి బానిస కాకుండా గల వ్యక్తికి ఓటేసి గెలిపించాలని సందర్భంగా చేస్తున్న స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి మోతే నరేష్ ధర్మపురిలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలియాలని ఉద్దేశపరంగా గొల్లపల్లి మండలంలో డప్పు కొడుతూ ప్రజలకు వేడుకొన్నాడు.

## ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ తరఫున బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి మాధవి లత ప్రచారం



**ఎల్కతుర్తి నవంబర్ 24 (ప్రజామంటలు):** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని బ్యాంక్ వాడలో హుస్నాబాద్ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సతీమణి మాధవిలత కాలనీలోని ఇంటింటికి తిరిగి మహిళలను కలిసి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అలాగే ఓటు వేసే ఇవియం మిషన్ లో ఓటు వేసే విధానం వృద్ధురాలికి చూపించారు. ఆమెతో పాటు స్థానిక బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గొడిశాల సమ్మయ్య గౌడ్, ఎంపిపి మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగేడు నగేష్, సర్పంచ్ నిరంజన్ రెడ్డి, ఎంపిటిసి ల ఫోరమ్ అధ్యక్షుడు కడారి రాజు, మాజీ ఎంపిపి కోమల, షాలిని, రవిందర్ రెడ్డి, శేషు, సూరయ్య, స్వామి, వెంకటేశ్ యాదవ్, కోరే రాజు, టీంకు, రజినీకాంత్, కార్తిక్, ప్రమోద్, ప్రశాంత్, రాజిరెడ్డి, మేరీ, విజయ, లావణ్య పాల్గొన్నారు.

భాజపా బలపడితే బడుగు బలహీన వర్గాలకు న్యాయం

## ఇంటింటికి ప్రచారంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్



**భీమదేవరపల్లి నవంబర్ 24 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ గెలిస్తేనే బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని హనుమకొండ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి గౌడ్ అన్నారు. ఆయన శుక్రవారం ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తికి మద్దతుగా భీమదేవరపల్లిలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బిజెపితోనే ఉచిత విద్య, వైద్యం సాధ్యమని అన్నారు. బిజెపికి ఓటేసి గెలిపించాలని, నరేంద్ర మోడీ మళ్ళీ ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. తెలంగాణలో కూడా బిజెపి అధికారంలోకొస్తే డబుల్ ఇంజన్ సర్కార్తో తెలంగాణ అభివృద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ఓటర్లంతా బిజెపికి ఓటేసి బొమ్మ శ్రీరామ చక్రవర్తిని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శనిగరం ఐలయ్య, బొల్లంపల్లి శ్యామ్, తాళ్లపల్లి సతీష్, మార్పాటి వేణుగోపాల్ రెడ్డి, దాట్ల మధుకర్, వేముల కుమారస్వామి, పోలు సరేశం, సౌజన్య, సుజాతతో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముల్కనూర్ సొసైటీ ఉపాధ్యక్షునిగా కడారి ఆదాం ఏకగ్రీవ ఎన్నిక

### హర్షం వ్యక్తం చేసిన ముత్తారం గ్రామస్తులు

**భీమదేవరపల్లి నవంబర్ 24 (ప్రజామంటలు):** మండలంలోని ముత్తారం గ్రామానికి చెందిన కడారి ఆదాంను ములుకనూరు సహకార గ్రామీణ పరపతి, మార్కెటింగ్ సొసైటి లిమిటెడ్ సంఘ ఉపాధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం అధ్యక్షులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి అధ్యక్షతన డైరెక్టర్ల సమావేశం నిర్వహించారు. అసిస్టెంట్ రిజిస్ట్రార్ యం. సునీల్ సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. డైరెక్టర్లు అందరు కడారి ఆదామ్ ను ఉపాధ్యక్ష పదవికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గతంలో ఆదాం ప్రైవేట్ ఉపాధ్యాయునిగా, ఆర్టీసీలో కండక్టర్ గా సేవలు అందించి పదవి విరమణ పొందారు. ఆదామ్ ఎన్నిక పట్ల ముత్తారం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యవర్గ సభ్యులు కూన కనుకయ్య, మారుపాటి జయపాల్ రెడ్డి, కంకల భాగ్య, కంది రవీందర్ రెడ్డి, అంబాల రాములు, బేల కనుకమ్మ, గజ్జి వీరయ్య, ఈర్ల మూగయ్య, బొల్లపెల్లి వీరన్న, కర్రె మహేందర్, మండ శ్రీనివాస్, గుగ్లోతు బాషు, చెవ్వల్ల బుచ్చయ్య, సంఘ జనరల్ మేనేజర్ యం. రాంరెడ్డి పాల్గొన్నారు.



# నేడు రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలు



జగిత్యాల శ్రీ భక్త మార్కండేయ మహా మందిరంలో తులసి కల్యాణం లో భాగంగా సర్వాంగ సుందరముగా ముస్తాబు చేయబడిన తులసి మాత వృక్షం దృశం

### మొగిలిపేట ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న

## కోరుట్ల భాజపా నియోజకవర్గ అభ్యర్థి అర్వింద్



**మల్లాపూర్ నవంబర్ 24 (ప్రజామంటలు):** మండలంలోని మొగిలిపేట గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ భాజపా ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ పై విమర్శనాస్త్రాలు సంధించారు. పేదలకు రాష్ట్రమంతటా బియ్యం ఇస్తున్నది మోదీ యేనని ఇందులో కేసీఆర్ పాత్ర ఏమీ లేదన్నారు. పసుపుబోర్డు సాధించామని, 200 కోట్లతో పసుపు పరిశోధనా కేంద్రం ఏర్పాటు చేయబోతున్నామన్నారు. మూడు నిజాం షుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడం భాజపాతోనే సాధ్యమన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి వచ్చిన నిధులన్నీ కేంద్ర ప్రభుత్వమే ఇచ్చిందన్నారు. బాజపా అధికారంలోకి వస్తే ఇంటికి నాలుగు సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. గల్ఫ్ బాధితుల కొరకు మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామన్నారు. ఈ నెల 30 వ తేదిన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటితో గెలిపించాలన్నారు. భాజపా నాయకులు మోకు రాజేందర్, గోల్కొండ ప్రవీణ్ కుమార్, బుర్రి భీమన్న, కానుగంటి గంగారెడ్డి, అంకతి భీమన్న, బంటు మారుతి, మిట్టపెల్లి మహేష్ రెడ్డి, గోల్కొండ గంగాధర్, ఎదులాపురం నరేష్, మిట్టపెల్లి శ్రీనివాస్, మోకు సంజీవ్, అజ్మీరా గంగాధర్, మోకు లచ్చన్న, వనతడుపుల రమణాచారి, పీట్ల సాయిరాం, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మౌళిక వసతుల కల్పనకు నిబద్దతతో పనిచేశాం

### అభివృద్ధి అంటే ఏంటో తొమ్మదిన్నర ఏండ్లలో చేసి చూపించాం

### సనత్ నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని




**సనత్ నగర్ నవంబర్ 24 (ప్రజామంటలు):** అభివృద్ధి అంటే ఎలా ఉంటుందో తొమ్మిదిన్నర సంవత్సరాలలో చేసి చూపించామని, ప్రజలకు మౌళిక వసతుల కల్పనకు నిబద్ధతతో పని చేశామని సనత్ నగర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. శుక్రవారం బన్సీలాల్ పేట డివిజన్ లోని ముస్లీం వక్ఫ్ బోర్డ్, సెంట్రల్ వ్యూ అపార్ట్మెంట్, బోయిగూడా, సున్నం బట్టీ, ఫ్లోరా హొటల్, కేటీఆర్ పార్క్ ప్రాంతాలలో నామినేటెడ్ ఎమ్మెల్యే స్టీఫెన్ సన్ తో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారం సందర్భంగా మంత్రికి శాలువాలు, పూలమాలలతో సత్కరించి మంగళహారతులు పట్టి ఘన స్వాగతం పలికారు. 50 ఏండ్లలో జరగని అభివృద్ధి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ నాయకత్వంలో జరిగిందని అన్నారు. సనత్ నగర్ లో నా కంటే ముందు గెలిచి సీఎం, కేంద్ర మంత్రులుగా ఉండి కూడా ప్రజల సమస్యలను పరిష్కరించలేక పోయారని విమర్శించారు. ఎమ్మెల్యే, మంత్రిగా పనిచేసినవారు ఇక్కడ గెలిచి, కేవలం ఢిల్లీకే పరిమితమయ్యారని పేర్కొన్నారు. మంత్రి వెంట కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావు నగర్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు, నాయకులు శ్రీనివాస్, అబ్బాస్, రజాక్, కుమార్ యాదవ్, నర్సింగ రావు, పాహిమ్, లంక రాజు పాల్గొన్నారు.



జగిత్యాల మండలం అంతర్గాం లో కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపు కోసం ప్రచారంలో పాల్గొన్న ఎన్నారై సెల్ రాష్ట్ర కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా. పల్లె పల్లె తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థిస్తూ జీవన్ రెడ్డి గెలుపుకు కృషి చేస్తున్న చాంద్ పాషా

## 199 సీట్లకు జరగనున్న పోలింగ్




**రాజస్థాన్, నవంబర్ :** నేడు జరగనున్న రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. 199 స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకోసం 51వేలకు పైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. లక్షా 70 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించింది. రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. 199 స్థానాల్లో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లు చేసింది. శనివారం ఉదయం 7 గంటలకు ప్రారంభం కానున్న పోలింగ్ సాయంత్రం 6 వరకు కొనసాగనుంది. 5.26 కోట్ల మంది ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని నిర్ణయించనున్నారు. ఎన్నికల కోసం భారీగా భద్రతా బలగాలను రంగంలోకి దించారు. రాష్ట్రంలో 51 వేలకు పైగా పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఎన్నికల సంఘం తెలిపింది. పట్టణ ప్రాంతాల్లో 10,501 గ్రామీణ ప్రాంతాల్లో 41,006 కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు వివరించింది.

26 వేలకు పైగా పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్?కాస్టింగ్ చేయనున్నారు. దీంతో పాటు ఎన్నికలు నిష్పాక్షికంగా జరిగేలా చూసేందుకు 6287 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించినట్లు అధికారులు వెల్లడించారు. సుమారు 2.74 లక్షల మంది పోలింగ్ సిబ్బంది.. ఎన్నికల విధుల్లో భాగం కానున్నట్లు తెలిపారు. శాంతియుత వాతావరణంలో పోలింగ్ జరిగేలా లక్షా 70 వేల మంది భద్రతా సిబ్బందిని రాజస్థాన్ ?లో మోహరించారు. ఎన్నికల విధుల కోసం 700 కంపెనీల బలగాలను రంగంలోకి దించారు. 70 వేల మంది రాజస్థాన్ పోలీసులకు తోడు.. 18 వేల మంది హోంగార్డులు, 2వేల మంది సరిహద్దు హోంగార్డులు, 15 వేల మంది ఇతర రాష్ట్రాల హోంగార్డులను ఎన్నికల విధుల కోసం మోహరించారు. కేంద్ర పారామిలిటరీ దళాలు, ఇతర రాష్ట్రాల సాయుధ దళాలను సైతం రాష్ట్రంలో మోహరించినట్లు అధికారులు తెలిపారు. రాష్ట్రంలోకి అక్రమ వస్తువులు, సమస్యలు కలిగించే వ్యక్తులు ఎవరూ ప్రవేశించకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఈ మేరకు అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో చెక్?పోస్టులు ఏర్పాటు చేశారు. సంఘ వ్యతిరేక శక్తులపై నిఘా పెట్టినట్లు పోలీసులు తెలిపారు. పేరుమోసిన డ్రగ్ స్మగ్లర్లు, నేరస్థులను న్యాయస్థానం అనుమతితో ముందస్తుగా అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్?మార్చ్?లు నిర్వహిస్తున్నట్లు వివరించారు.

## గాంధీ ఆసుపత్రిలో యాంటీ మైక్రోబియాల్ రెసిస్టెన్స్ పై అవేర్నెస్




**సికింద్రాబాద్ నవంబర్ 24 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో శుక్రవారం యాంటీ మైక్రోబియాల్ రెసిస్టెన్స్ పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈసందర్భంగా నర్సులు, మెడికల్ స్టూడెంట్స్ నాటికలు, నృత్యాలు చేశారు. క్విజ్, పోస్టర్ ప్రజంటేషన్ పోటీలను నిర్వహించి బహుమతులను అందచేశారు. హాస్పిటల్ ఇన్ఫెక్షన్ కంట్రోల్ కమిటీ ( హెచ్ఐసీసీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ సదస్సులో డీఎంఈ డా. కే. రమేశ్ రెడ్డి, హెచ్ఐసీసీ ఛైర్మన్, సూపరింటెండెంట్ డా. ఎం. రాజారావు, ఆర్.ఎం.వో-1 డా. జయకృష్ణ, డా. రవిశేఖర్ రావు, డా. భూపేందర్ రాథోడ్, మంగమ్మ, హెచ్వోడీ డా. జ్యోతిలక్ష్మీ, డా. అర్చన, సునిత, జెస్సీమాల్, హెచ్వోడీలు, ఆర్ఎంవోలు, ఫ్యాకల్టీ మెంబర్స్, మెడికల్ స్టూడెంట్స్, నర్సింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## బర్రెలక్క (శిరీష) కు భద్రత కల్పించండి

### హైకోర్టు ఆదేశం



**హైదరాబాద్ నవంబర్ 24 (ప్రజామంటలు):** కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్క అలియాస్ శిరీషకు భద్రత కల్పించాలని తెలంగాణ హైకోర్ట్ ఆదేశాలు జారీ చేసింది. తనకు భద్రత కావాలంటూ బర్రెలక్క హైకోర్టును ఆశ్రయించగా శుక్రవారం మధ్యాహ్నం విచారణ చేస్తామని కోర్టు తెలిపింది. కాసేపటి క్రితమే విచారణ జరిపిన హైకోర్టు ధర్మాసనం ఎన్నికలు పూర్తయ్యే వరకు బర్రెలక్కకు భద్రత కల్పించాలని ఆదేశించింది. బర్రెలక్క నిర్వహించే పబ్లిక్ మీటింగ్‌లకు భద్రత కల్పించాలని పేర్కొంది.. ఈ సందర్భంగా ఈసీ కి, పోలీసులకు కోర్టు పలు సూచనలు చేసింది. గుర్తింపు ఉన్న పార్టీలకే భద్రత ఇస్తే సరిపోదని... థ్రెట్ ఉందని అభ్యర్థించే అభ్యర్థులకు సెక్యూరిటీ కల్పించాలని సూచించింది. అభ్యర్థుల భద్రత బాధ్యత ఎన్నికల కమిషన్ దే అని స్పష్టం చేసింది. పోలీసులు కేవలం కార్లు చెక్ చేస్తాం అంటే కుదరదని పేర్కొంది. బర్రెలక్కకు ఒక గన్‌మెన్ తో భద్రత కల్పించాలని హైకోర్ట్ ఆదేశించింది. అయితే బర్రెలక్కకు 2o2 భద్రత కేటాయించాలని పిటిషనర్ కోరిన విషయం తెలిసిందే. కానీ హైకోర్టు బర్రెలక్కకు ఒక గన్‌మెన్ తో భద్రత కల్పించాలని ఆదేశించింది.

## పోలింగ్ ఏర్పాట్లలో నిమగ్నమైన అధికారులు

### ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా పరిశీలిస్తున్న అధికారులు

### ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న రోనాల్డ్ రోస్, సందీప్ శాండిల్య

**హైదరాబాద్,నవంబర్27:** ఎన్నికల ప్రచార గడువు సమీపిస్తుండటంతో ఆయా అభ్యర్థుల ప్రచారాలతో నగరం హోరెత్తుతోంది. ప్రధాన పార్టీలు గెలుపే లక్ష్యంగా ముమ్మర ప్రచారం చేస్తున్నారు. ఈ నెల 28వ తేదీ సాయంత్రంతో ప్రచార గడువు సమయం ముగుస్తుంది. 30వ తేదీన పోలింగ్ ఉంటుంది. సమయం దగ్గర పడుతుండటంతో అధికారులు సైతం ఏర్పాట్లలో తలమునకలయ్యారు. ఓవైపు ప్రచారం సందర్భంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా పరిశీలిస్తున్న అధికారులు.. మరోవైపు పోలింగ్?కు ఏర్పాట్లు చేస్తున్నారు. హైదరాబాద్ జిల్లాలో 15 నియోజకవర్గాలకు సంబంధించిన పోలింగ్ ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్‌తో పాటు పోలీస్ కమిషనర్ సందీప్ శాండిల్య పర్యవేక్షిస్తున్నారు. జిల్లాలో మొత్తం 1700ల ప్రాంతాల్లో 4119 పోలింగ్ కేంద్రాలున్నాయి. పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక సదుపాయలు, సిబ్బంది కేటాయింపు, ఈవీఎంల తరలింపు, బందోబస్తు వంటి అంశాలపై అధికారులు దృష్టి పెట్టారు. సాంకేతికతను ఉపయోగించుకొని పోలింగ్ కేంద్రాల వద్ద నిఘా పెట్టేలా జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నారు. వెబ్‌కాస్టింగ్ చేసేలా చర్యలు చేపడుతున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద పోలింగ్ సిబ్బందికి అదనంగా ప్రత్యేక పరిశీలకులను విధుల్లో ఉంచనున్నారు. ఈవీఎంలు తరలించే వాహనాలకు జీపీఎస్ అమర్చనున్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించారు. జిల్లాలో సుమారు 670 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. ఈ సంఖ్య కాస్త పెరిగే అవకాశం ఉంది. వీటిలో ఎక్కువ శాతం పాతబస్తీ పరిధిలోనే ఉన్నాయి. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద కేంద్ర బలగాలు మొహరించనున్నారు. 391 రూట్ మొబైల్స్, 129 గస్తీ వాహనాలు, 220 బ్లూకోల్ట్స్?తో పాటు అదనంగా 122 వాహనాలు ఏర్పాటు చేశారు. ఒక్కో రూట్ మొబైల్ వాహనంలో ముగ్గురు సాయుధ బలగాలు, ఒక కానిస్టేబుల్ ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ఏదైనా సమస్య ఉంటే డయల్ 100కు ఫిర్యాదు చేస్తే నిమిషాల వ్యవధిలో పోలీసులు అక్కడికి చేరుకునేలా అదనపు వాహనాలు సిద్ధంగా ఉంచనున్నారు. 45 ఫ్లైయింగ్ స్క్వాడ్, 45 స్టాటిక్ సర్వైయిలెన్స్ బృందాలు ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఉన్నాయి.

## జగిత్యాల ఉప్పరిపేటలో ఇంటింటి ప్రచారం



### మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి

**జగిత్యాల నవంబర్ 24 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు అన్ని వర్గాలకు మేలు చేసే విధంగా ఉన్నాయని అందుకు ప్రజలు చేతి గుర్తుకు ఓటువేయాలని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెసు అధ్యక్షు రాలు, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాటిపర్తి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం జగిత్యాల పట్టణం ఉప్పరిపేటలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల కరపత్రాలను ఇంటింటికి పంచుతూ నాయకులతో కలిసి విజయలక్ష్మి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడు తూ.... పేద, బడుగు, బలహీన వర్గాలు, మైనార్టీలకు కాంగ్రెస్ పార్టీఅండగా ఉంటుందన్నారు. జగిత్యాల అసెంబ్లీ నియోజకర్గాల్లో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థుల గురించి ఎవరూ ప్రజల బాగోగులు చూస్తారో ఆలోచించి ఓటువేయాలని విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. జగిత్యాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి జీవన్ రెడ్డినిఎమ్మెల్యే గా గెలిపించాలని, కాంగ్రెసు పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలు సామాజిక న్యాయానికి ప్రత్యేకగా ఉన్నాయని, ప్రధానంగా మహిళలకు 2500 రూపాయలు ఇవ్వడం వారి ఆర్థిక స్వలంబనకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. కౌలు రైతులకు, రైతు కూలీలకు ప్రకటించిన గ్యారెంటీలు వారికి ప్రజాస్వామ్యం పట్ల విశ్వాసాన్ని కల్పించే విధంగా ఉన్నాయని విజయలక్ష్మి అన్నారు. ముఖ్యంగా పేదవారి కల సొంత స్థలముతో పాటు ఇంటి నిర్మాణానికి 5 లక్షలు కాంగ్రెస్ గ్యారంటీలో పొందుపరచడం వారిలో ఆత్మవిశ్వాసాన్ని కలిగిస్తాయని అన్నారు. అభివృద్ధి, సంక్షేమం, నిత్యం ప్రజా సేవలో ఉంటామన్నారు. కాబట్టే ప్రజలు అభిమానంతో జీవన్ రెడ్డిని గెలిపిస్తూన్నారని, రాజకీయల కోసమే జీవన్ రెడ్డిని విమర్శలు చేయడం బోగ శ్రావణి మానుకోవాలని విజయలక్ష్మి సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నక్క జీవన్, మాజీ కౌన్సిలర్ అల్లాల సరితా, బొల్లి శేఖర్, అల్లాల రమేష్ రావు, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సెమీకండక్టర్ల స్వేచ్ఛా వాణిజ్యంపై కీలక ఒప్పందం

### భారత్, యూరప్ యూనియన్ మధ్య కీలక పరిణామం

**న్యూఢిల్లీ,నవంబర్27:** భారతదేశం-యూరప్ యూనియన్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంలో భాగంగా మరో ముందడుగు పడింది. సెమీకండక్టర్లపై అవగాహన ఒప్పందంపై భారత్ - మధ్య కీలక ఎంవోయు కుదిరింది. దీనిపై యూరఫ్ అంతర్గత మార్కెట్ కమిషనర్ థియరీ బ్రెటన్, భారత ప్రభుత్వ రైల్వేలు, కమ్యూనికేషన్లు, ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్విని వైష్ణవ్ సంతకం చేశారు. ఈ ఒప్పందం - భారతదేశం బలమైన సెమీకండక్టర్ సరఫరాకు, ఆవిష్కరణపై కలిసి పని చేయాలని నిర్ణయించాయి. సంబంధిత సెమీకండక్టర్ల పర్యావరణ వ్యవస్థలపై అనుభవాలు, ఉత్తమ పద్ధతులు, ఇరు దేశాలు సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకోనున్నాయి. విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలు, వ్యాపారాల మధ్య పరిశోధన, అభివృద్ధి, ఆవిష్కరణలలో సహకారం కోసం రెండు దేశాలు కలిసి పని చేయనున్నాయి. సెమీకండక్టర్స్ పరిశ్రమ కోసం నైపుణ్యాలు, ప్రతిభ, శ్రామికశక్తి అభివృద్ధిని ప్రోత్సహించడం, వర్క్‌షాప్‌ల ఏర్పాటు, భాగస్వామ్యాలు, ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహించడం ద్వారా సహకారాన్ని సులభతరం చేయాలని ఇరు దేశాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. పబ్లిక్ రాయితీలపై సమాచారాన్ని పంచుకోవడంతో సహా, సెక్టార్‌లో లెవెల్ ప్లేయింగ్ ఫీల్డ్‌ని నిర్ధారించుకోవాలని నిర్ణయించాయి. సెప్టెంబరు నెలలో న్యూఢిల్లీలో జరిగిన జి20 నేతల శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఇండియా మిడిల్ ఈస్ట్ యూరప్ ఎకనామిక్ కారిడార్‌ను ప్రకటించారు. అనేది భారతదేశం నుండి యూరప్‌కు ప్రణాళికాబద్ధమైన కొత్త వాణిజ్య మార్గం. భారతదేశంతో పాటు, ఈ బహుళజాతి కారిడార్‌లో సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, యూరోపియన్ యూనియన్, అమెరికా ఉన్నాయి. వాణిజ్యం, మౌలిక సదుపాయాల నెట్‌వర్క్‌లను నిర్మించాలని ఢిల్లీ వేదికగా నిర్ణయించారు. అయా దేశాల మధ్య ఆర్థిక వృద్ధి, కనెక్టివిటీని ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకున్నారు. ఇందులో భాగంగా తాజాగా కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ ఎంవోయూ కుదుర్చుకున్నారు. ఇందుకు సంబంధించి తన సోషల్ మీడియా ఖాతా ద్వారా వెల్లడించారు కేంద్ర మంత్రి. ఎకనామిక్ కారిడార్ అనేది రోడ్లు, ఓడరేవులు, రైల్వేల సమగ్ర నెట్‌వర్క్, వస్తువుల సరఫరా, ప్రజల రాకపోకలను సమర్థవంతంగా, తక్కువ ఖర్చుతో సులభతరం చేయడానికి ముఖ్యమైన ఉత్పత్తి కేంద్రాలను కలుపుతుంది. ఇవి సాధారణంగా దేశాల మధ్య వాణిజ్యాన్ని ప్రోత్సహించడానికి, మౌలిక సదుపాయాలు, పారిశ్రామిక అభివృద్ధిని ప్రోత్సహించడానికి సహాయపడుతుంది. ఈ క్రమంలోనే ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను మెరుగు పరుచుకుంటూ.. పెద్దన్నగా మారేందుకు ప్రత్నిస్తోంది భారత్.

# చివరి బంతికి సిక్స్ బాదిన రింకూ సింగ్..



వన్డే ప్రపంచ కప్ 2023 ఫైనల్‌లో ఓటమి నుంచి కోలుకోవడం అంత సులభం కాదు. కానీ, ఆస్ట్రేలియా తో జరిగిన %ు%20 సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌లో విజయం సాధించడం ద్వారా టీమ్ ఇండియా ఆ నిరాశను తగ్గించడానికి ప్రయత్నించింది. ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా విశాఖపట్నంలో జరిగిన తొలి మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై భారత్ 2 వికెట్ల తేడాతో విజయం సాధించి సిరీస్‌లో శుభారంభం చేసింది. ఆసీస్ నిర్దేశించిన 209 పరుగుల లక్ష్యాన్ని భారత్ 19.5 ఓవర్లలోనే సాధించింది. జట్టు తరపున కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 80 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడగా, ఇషాన్ కిషన్ కూడా 58 పరుగులు చేశాడు. అతడితో పాటు రింకూ సింగ్ కూడా 14 బంతుల్లో 22 పరుగులతో అజేయ ఇన్నింగ్స్‌తో జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఈ మ్యాచ్‌లో రింకూ చివరి బంతికి సిక్సర్ కొట్టి జట్టు విజయాన్ని ఖాయం చేశాడు. అయితే రింకూ బాదిన ఆ సిక్స్ స్కోరు బోర్డులోకి రాకపోవడం గమనార్హం. తొలి టీ20 మ్యాచ్‌లో భారత్ విజయానికి చివరి ఓవర్‌లో ఏడు పరుగులు చేయాల్సి ఉంది. 20వ ఓవర్ తొలి బంతికి రింకూ బౌండరీ కొట్టి జట్టును విజయానికి చేరువ చేశాడు. అయితే, ఆ తర్వాత భారత్ తర్వాతి నాలుగు బంతుల్లో 2 పరుగులు మాత్రమే చేసి మూడు వికెట్లు కోల్పోయింది. విజయానికి కేవలం ఒక పరుగు అవసరమైన సమయంలో రింకూ చివరి బంతికి అద్భుతమైన సిక్సర్ కొట్టాడు. కానీ, రింకూ కొట్టిన సిక్స్ మాత్రం లెక్కలోకి రాలేదు. దీంతో అభిమానుల్లో తీవ్ర దుమారం రేగింది. నిజానికి, 20వ ఓవర్ చివరి బంతిని రింకూ సిక్సర్ కొట్టగా అది నో బాల్‌గా థర్డ్ అంపైర్ ప్రకటించారు. దీంతో ఐసీసీ నిబంధనల ప్రకారం టీమిండియాను విజేతగా ప్రకటించారు. రింకూ సిక్సర్ కొట్టే ముందు బౌలర్ నో బాల్ వేయడంతో ఆ సిక్స్ ను పరిగణనలోకి తీసుకోలేదు. దీంతో భారత్ 19.5 ఓవర్లలో విజయాన్ని అందుకుంది. ఈ మ్యాచ్‌లో భారత్ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్స్ ఇద్దరూ టీం స్కోర్ 22 పరుగుల వద్ద పెవిలియన్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత ఇషాన్ కిషన్ కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌తో కలిసి మూడో వికెట్‌కు 60 బంతుల్లో 112 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పి జట్టును విజయతీరాలకు చేర్చాడు. ఇషాన్ ఔటైన తర్వాత రింకూ సింగ్ కెప్టెన్ సూర్యకు మంచి సపోర్ట్ ఇచ్చాడు. వీరిద్దరి మధ్య ఐదో వికెట్‌కు 17 బంతుల్లో 40 పరుగుల భాగస్వామ్యం ఏర్పడింది. ఈ మ్యాచ్‌లో భారత్ విజయాన్ని పూర్తిగా ఖాయం చేసింది. టీ20 సిరీస్‌లో ఇరు జట్ల మధ్య రెండో మ్యాచ్ నవంబర్ 26న తిరువనంతపురం మైదానంలో జరగనుంది.

## టవల్ సహాయంతో బంతిని పట్టుకున్న మహిళా బౌలర్..

### 5 పరుగులు పెనాల్టీగా ప్రకటించిన ఫీల్డ్ అంపైర్



క్రికెట్ మ్యాచ్‌లో, వికెట్ల వెనకాల నిలబడి ఉన్న కీపర్ బంతిని పట్టుకోవడానికి గ్లౌస్‌లు వాడుతుంటారు. ఇది ప్రతీ మ్యాచ్‌లో కనిపించేదే. కానీ, కీపర్ కాకుండా, మైదానంలో ఉన్న ఫీల్డింగ్ జట్టులోని మిగిలిన 10 మంది ఆటగాళ్ళు చేతికి ఎలాంటి గ్లౌస్ లేకుండా బంతిని పట్టుకుంటుంటారు. అయితే, కీపర్ కాకుండా ఫీల్డర్ బంతిని పట్టుకోవడానికి గ్లౌస్ లేదా మరేదైనా ఉపయోగిస్తే? అంపైర్లు అందుకు అనుమతిస్తారా.. అలా పట్టుకుంటే ఎలాంటి పెనాల్టీలు ఉన్నాయో మీకు తెలుసా? ఎందుకంటే, మహిళల బిగ్ బాష్ లీగ్‌లో ఇలాంటిదే జరిగింది. ఇక్కడ బౌలర్ టవల్ ద్వారా బంతిని పట్టుకున్నాడు. మహిళల బిగ్ బాష్ లీగ్ 2023 49వ మ్యాచ్ సందర్భంగా ఈ సంఘటన జరిగింది. బ్రిస్బేన్ హీట్ ఉమెన్ వర్సెస్ సిడ్నీ సిక్సర్స్ మహిళల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ సంఘటన మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో జరిగింది. బ్రిస్బేన్ హీట్ తరపున బౌలింగ్ చేస్తున్న అమేలియా కెర్ టవల్ సహాయంతో బంతిని క్యాచ్ చేయడంతో ఫీల్డ్ అంపైర్ 5 పరుగులు పెనాల్టీగా ప్రకటించాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వేగంగా వైరల్ అవుతోంది. అమేలియా కెర్ బంతిని సిడ్నీ సిక్సర్స్ బ్యాట్స్‌మెన్ యాష్లే గార్డ్‌నర్‌కి బౌలింగ్ చేసింది. దీంతో ఆమె లాంగ్ ఆన్ వైపు షాట్ ఆడింది. కానీ ఫీల్డర్ వెనక్కి విసిరిన బంతిని అమేలియా కెర్ బౌలింగ్ ఎండ్‌లో టవల్ సహాయంతో క్యాచ్ పట్టింది. ఇది గమనించిన అంపైర్ 5 పరుగుల పెనాల్టీని సూచించాడు. ఈ విధంగా బ్యాటింగ్ చేసిన సిడ్నీ సిక్సర్స్‌కు 5 పరుగులు వచ్చాయి. క్రికెట్ రూల్ మేకింగ్ బాడీ అయిన మేరిల్‌బోన్ క్రికెట్ క్లబ్ (%వీజజ%) నిబంధనల ప్రకారం, ఫీల్డింగ్ జట్టులోని వికెట్‌కీపర్ మినహా ఇతర ఆటగాళ్ళు గ్లౌజులు లేదా లెగ్ గార్డ్‌లు ధరించడానికి అనుమతించరు. ఇది కాకుండా, చేతులు లేదా వేళ్లపై ఎలాంటి రక్షణ అయినా అంపైర్ సమ్మతితో మాత్రమే ధరించవచ్చు. వికెట్ కీపర్ కాకుండా ఫీల్డర్ ఎవరైనా బంతిని పట్టుకోవడానికి ఎలాంటి క్లాత్ లేదా గ్లౌజులు ఉపయోగిస్తే, బ్యాటింగ్ చేసే జట్టుకు పెనాల్టీగా 5 పరుగులు ఇస్తారు.

## మిచెల్ మార్ష్‌పై మహ్మద్ షమీ ఫైర్!



వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్ మ్యాచ్‌లో భారత్‌పై విజయం సాధించాక ఆస్ట్రేలియా ఆటగాళ్ల సెలబ్రేషన్‌కు సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ముఖ్యంగా ఆసీస్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్.. ట్రోఫీ మీద కాళ్లు పెట్టిన ఫొటో చర్చనీయాంశమైంది. మార్ష్‌పై క్రికెట్ అభిమానులు తీవ్రంగా విరుచుకుపడ్డారు. పలువురు మాజీలు సైతం మార్ష్ ప్రవర్తనను తప్పుబడుతున్నారు. తాజాగా టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ కూడా మార్ష్ తీరుపై విచారం వ్యక్తం చేశాడు. మిచెల్ మార్ష్ వ్యవహరించిన తీరు తనకు ఏ మాత్రం నచ్చలేదని మహ్మద్ షమీ పేర్కొన్నాడు. 'వన్డే ప్రపంచకప్ ట్రోఫీ మీద మిచెల్ మార్ష్ కాళ్లు పెట్టిన ఫోటో చూసి నేను చాలా బాధపడ్డాను. ప్రతి జట్టు పోటీపడే ట్రోఫీ అది. అందరూ సాధించాలని కలలు కనే ట్రోఫీ మీద కాళ్లు పెట్టడం నాకు సంతోషాన్ని కలిగించలేదు' అని షమీ అన్నాడు. ప్రపంచకప్ 2023లో షమీ అద్భుత ప్రదర్శన చేశాడు. 24 వికెట్లు తీసిన షమీ.. టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా నిలిచాడు. మూడుసార్లు ఐదు వికెట్లు తీసిన అతడు.. ఓసారి నాలుగు వికెట్ల ప్రదర్శన చేశాడు. స్టార్ ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా గాయం కారణంగా జట్టుకు దూరమైన తరుణంలో తుది జట్టులో మహ్మద్ షమీ చోటు దక్కించుకున్నాడు. లీగ్ దశలో తొలుత న్యూజిలాండ్‌పై ఫైవ్ వికెట్ల హాల్ నమోదు చేశాడు. ఆ తర్వాత ఇంగ్లండ్‌పై నాలుగు వికెట్లు తీసిన షమీ.. శ్రీలంకపై ఐదు వికెట్స్ పడగొట్టాడు. ఆ తర్వాత దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో రెండు వికెట్లు తీసిన షమీ.. సెమీ ఫైనల్లో న్యూజిలాండ్‌పై ఏడు వికెట్లు పడగొట్టాడు. ఇక ఆస్ట్రేలియాతో అహ్మదాబాద్‌లో జరిగిన ఫైనల్లో ఒక వికెట్ తీసి నిరాశపరిచాడు.

## అర్జున్‌రెడ్డి తరహాలోనే యానిమల్

### సూపర్‌హిట్ అవుతుందన్న నటి రష్మిక




యానిమల్' చిత్రంపై హీరోయిన్ రష్మిక సంచలన వ్యాఖ్యలు చేశారు. అర్జున్ రెడ్డి తరహాలోనే ఈ చిత్రం కూడా భారీ విజయాన్ని అందుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. 'యానిమల్' ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. 'సందీప్‌రెడ్డి వంగా ఎక్కడా రాజీ పడకుండా 'అర్జున్ రెడ్డి' చిత్రాన్ని తెరకెక్కించారు. ఆ సినిమాకు యువత నుంచి ఎంతో ఆదరణ దక్కింది. అలాగే విమర్శలు వచ్చాయి. అయితే సినిమా మాత్రం పెద్ద హిట్ అయింది. అర్జున్ రెడ్డి' లో వయలెన్స్ ఎక్కువ ఉంటుందని కొందరు అంటారు. కానీ, నాకు అలా ఏమీ అనిపించలేదు, అది కూడా సహజంగానే అనిపిస్తుంది. ఆ సినిమా ఎంత వినోదాన్ని అందించిందో.. 'యానిమల్' కూడా అదే స్థాయిలో అలరిస్తుంది. ఇందులో నటించడం నాకు మంచి అనుభూతినిచ్చింది' అని అన్నారు. తాజాగా ఇదే విషయంపై హీరో రణబీర్ కపూర్ కూడా మాట్లాడారు. 'యానిమల్ చిత్రం ఎంతో పవర్‌ఫుల్ అని తెలిపారు. ఇందులో తన పాత్రపై అర్జున్ రెడ్డి ప్రభావం కొంత ఉంటుందన్నారు. సందీప్‌రెడ్డి వంగా తెరకెక్కించిన ఈ చిత్రంలో రణబీర్ కపూర్, రష్మిక ప్రధాన పాత్రలు పోషించారు. పలుమార్లు విడుదల వాయిదా పడిన ఈచిత్రం డిసెంబర్ 1న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ చిత్రం ట్రైలర్‌ను విడుదల చేయగా అది ప్రేక్షకుల్ని విపరీతంగా అలరించింది. టాలీవుడ్ హీరో ప్రభాస్ లాంటి హీరోలు సైతం సోషల్ మీడియాలో ఈ ట్రైలర్ గురించి రాసుకొచ్చారు. తండ్రీకొడుకుల నేపథ్యంలో రూపొందిన ఈ చిత్రంలో ప్రతినాయకుడిగా బాబీ దేవోల్ నటించారు.

## అతడిని టార్గెట్ చేయమని సూర్యకుమార్ చెప్పాడు: ఇషాన్




భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు 20 ఓవర్ల పాటు క్రీజ్‌లో ఉండేందుకు ప్రయత్నించాలని, తప్పకుండా ఎవరో ఒక బౌలర్‌ను లక్ష్యం చేసుకోవాలని యువ బ్యాటర్ ఇషాన్ కిషన్ తెలిపాడు. ఆస్ట్రేలియా లెగ్ స్పిన్నర్ తన్వీర్ సంఘా బౌలింగ్‌ను టార్గెట్ చేయని సూర్యకుమార్ కుమార్ యాదవ్ తనకు చెప్పాడని తెలిపాడు. ప్రపంచకప్ 2023లో తాను తుది జట్టులో లేనప్పుడు కూడా ప్రాక్టీస్ చేయడం మాత్రం ఆపలేదని ఇషాన్ చెప్పాడు. గురువారం ఆస్ట్రేలియాతో జరిగిన తొలి టీ20లో భారత్ చివరివరకు పోరాడి గెలిచింది. ఈ మ్యాచులో ఇషాన్ హాఫ్ సెంచరీ చేశాడు.మ్యాచ్ అనంతరం ఇషాన్ కిషన్ మాట్లాడుతూ%ౌా% 'ప్రపంచకప్ 2023లో నేను తుది జట్టులో లేనప్పుడు కూడా ప్రాక్టీస్ చేయడం ఆపలేదు. ఈరోజు నేను ఏం చేయాలి, ఈ సెషన్ నాకు ఎందుకు ముఖ్యం అని నాకు నేనుగా ప్రశ్నించుకునేవాడిని. ప్రతిరోజు నెట్స్‌లో విపరీతంగా శ్రమిస్తూనే ఉన్నా. కోచింగ్ సిబ్బందితో నా ఆట గురించి ఎప్పటికపుడు మాట్లాడుతా. ఏ బౌలర్‌ను టార్గెట్ చేయాలి?, గేమ్‌ను ఎలా ముందుకు తీసుకెళ్లాలి? అనే దానిపై కసరత్తు చేస్తుంటా. లెగ్ స్పిన్నర్ వేసే బంతులపై నాకు ఓ అంచనా ఉంది. భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు 20 ఓవర్ల పాటు క్రీజ్‌లో ఉండేందుకు ప్రయత్నించాలి. ఎవరో ఒక బౌలర్‌ను లక్ష్యం చేసుకోవాలి. ఇన్నింగ్స్‌పై సూర్యకుమార్ యాదవ్‌తో మాట్లాడా. లెగ్ స్పిన్నర్ తన్వీర్ సంఘా బౌలింగ్‌ను ఎటాక్ చేయమని చెప్పాడు' అని తెలిపాడు . 'ఆస్ట్రేలియా నిర్దేశించిన 209 పరుగుల టార్గెట్‌ను ఛేదించే క్రమంలో టాప్ ఆర్డర్ ఎక్కువ రన్స్ చేయాలి. అప్పుడే తర్వాత వచ్చే బ్యాటర్లపై ఒత్తిడి తక్కువగా ఉంటుంది. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని భావించా. స్వల్ప వ్యవధిలో రెండు వికెట్లను కోల్పోవడంతో సూర్యతో భాగస్వామ్యం నిర్మించడం చాలా కీలకంగా మారింది. ఐపీఎల్‌లో మేమిద్దరం కలిసి ఆడిన అనుభవం పనికొచ్చింది. మా మధ్య కమ్యూనికేషన్ అద్భుతం. విశాఖ పిచ్ స్పిన్నర్లకు అనుకూలంగా లేదు. రవి బిష్ణోయ్ ఎక్కువగా పరుగులు సమర్పించినా.. ఇబ్బందేం లేదు. ఎందుకంటే.. ఇలాంటి వికెట్‌పై బౌలింగ్ చేయడం కష్టమే. జోష్ ఇంగ్లిస్ ఆట చూశాక బ్యాటింగ్‌కు పిచ్ అనుకూలంగా ఉందనిపించింది. చివర్లో రింకు సింగ్ ఫినిషింగ్ బాగుంది. ఐపీఎల్‌లోని దూకుడు ఆసీస్‌పైనా కొనసాగించాడు' అని ఇషాన్ కిషన్ ప్రశంసించాడు.

## రజనీకాంత్ సినిమాలో కపిల్ దేవ్

### డబ్బింగ్ కూడా చెప్పేసిన స్టార్ క్రికెటర్

తలైవా రజనీకాంత్ ఈ ఏడాది జైలర్‌తో భారీ విజయాన్ని అందుకున్నారు. ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఆయన కుమార్తె ఐశ్వర్య రజనీకాంత్ దర్శకత్వంలో 'లాల్ సలామ్' చేస్తున్నారు. వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ చిత్రం విడుదల కానుంది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన పనులు జరుగుతున్నాయి. విష్ణు విశాల్, విక్రాంత్ తో పాటు ఓ కీలక పాత్రలో మాజీ క్రికెటర్ కపిల్ దేవ్ కూడా నటించారు. ఇటీవల కపిల్ దేవ్ డబ్బింగ్ కూడా చెప్పారు. ఆ ఫొటోలను నెట్టింట షేర్ చేయగా వైరల్ అవుతున్నాయి. ఆ ఫొటోలను షేర్‌చేసిన లైకా సంస్థ లెజెండరీ స్పోర్ట్స్ మ్యాన్ మా సినిమాలో నటించడం గౌరవంగా భావిస్తున్నట్లు చిత్ర బృందం తెలిపింది. కపిల్‌దేవ్‌తో పాటు ఈ చిత్రంలో జీవిత రాజశేఖర్ కూడా ఉన్నారు. ఇందులో రజనీకాంత్ సోదరిగా ఆమె కనిపించనున్నారు. నిరోషా, తంబి రామయ్య, సెంథిల్, తంగదురై సహాయక పాత్రలు పోషిస్తున్నారు. ఏ.ఆర్.రెహ్మాన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు. కపిల్‌దేవ్ గురించి రజనీకాంత్ ఓ సందర్భంలో చెప్పుకొచ్చిన విషయాలు.. 'భారత మాజీ క్రికెటర్, 1983 ప్రపంచ కప్ కెప్టెన్ (విజేత) కపిల్ దేవ్ ఈ చిత్రంలో నటించడం చాలా సంతోషం. క్రికెట్ లెజెండ్‌తో కలిసి పనిచేయడం నాకు గౌరవప్రదమైన క్షణం. కపిల్ దేవ్ అతని చారిత్రాత్మక విజయాలను ఎప్పటికీ మరిచిపోలేం.' అని రజనీ అన్నారు.



## ప్రేయసిని పెళ్లాడిన నవ్‌దీప్ సైనీ

ఈ ఏడాది భారత క్రికెట్ జట్టులో వరుసగా పెండ్లి బాజాలు మోగుతున్నాయి. ఇప్పటికే కేఎల్ రాహుల్, రుతురాజ్ గైక్వాడ్ వివాహం చేసుకోగా.. తాజాగా యువ పేసర్ నవ్‌దీప్ సైనీ పెళ్లి చేసుకున్నాడు. హర్యానాకు చెందిన సైనీ.. తన ప్రేయసి స్వాతి ఆస్థానని శుక్రవారం వివాహం చేసుకున్నాడు. ఈ వివాహానికి కొద్దిమంది అతిథులు మాత్రమే ఆహాజరయ్యారు. పెళ్లి ఫొటోలను సైనీ తన ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో షేర్ చేసుకున్నాడు. 'నీతో ప్రతిరోజు ప్రేమతో నిండినదే. ఈరోజుతో మనం ఆ ప్రేమను శాశ్వతం చేస్తున్నాం. మా జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభిస్తున్న ఈ శుభ సమయంలో మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాలు కోరుకుంటున్నాము' అని నవ్‌దీప్ సైనీ ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొన్నాడు. ఆ ఫొటోలకు చూసిన క్రికెటర్లు, అభిమానులు కొత్త జంటకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు. సైనీ, స్వాతి గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నారు. సైనీ క్రికెటర్ కాగా.. స్వాతి ఒక వ్లాగర్. ఫ్యాషన్, ట్రావెల్, లైఫ్‌స్టయిల్ గురించి ఆమె ఆన్‌లైన్‌లో వీడియోలు పెడుతుంటారు. ఐపీఎల్ టోర్నీలో రాణించిన నవ్‌దీప్ సైనీ.. 2019లో టీ20ల్లో భారత్ తరపున అరంగేట్రం చేశాడు. ఆపై భారత వన్డే, టెస్టు జట్టులో కూడా చోటు దక్కించుకున్నాడు. 2021 ఆస్ట్రేలియా పర్యటనలో చివరిసారి భారత్ తరపున సైనీ టెస్టు మ్యాచ్ ఆడాడు. ఈ ఏడాది రెస్ట్ ఆఫ్ ఇండియా టీమ్.. ఇరానీ కప్ గెలవడంలో సైనీ కీలకపాత్ర పోషించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ 2023లో ఢిల్లీ తరపున ఆడాడు. భారత్ తరపున సైనీ 2 టెస్టులు, 8 వన్డేలు, 11 టీ20 మ్యాచులు ఆడాడు. పేలవ ప్రదర్శనతో జట్టులో చోటు కోల్పోయాడు.

## ఢిల్లీలో మిచెల్ మార్ష్‌పై ఎఫ్ఐఆర్ నమోదు



ఆస్ట్రేలియా స్టార్ ఆల్‌రౌండర్ మిచెల్ మార్ష్‌పై ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇది ఎక్కడో కాదు మన దేశంలోనే. ఢిల్లీ గేట్ పోలీస్ స్టేషన్‌లో మార్ష్‌పై కేసు నమోదు అయింది. యూపీలోని అలీఘర్?కు చెందిన ఆర్‌టీఐ కార్యకర్త పండిట్ కేశవ్.. మిచెల్ మార్ష్ మీద పోలీసులకు ఫిర్యాదు చేశాడు. లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో పోలీసులు మార్ష్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఇందుకు కారణం వరల్డ్‌కప్ ట్రోఫీపై మిచెల్ మార్ష్ కాళ్లు పెట్టడమే. ఇటీవల ముగిసిన వన్డే ప్రపంచకప్ 2023 ఫైనల్‌లో భారత్‌పై గెలిచిన ఆస్ట్రేలియా ట్రోఫీ కైవసం చేసుకుంది. ఆరోసారి ప్రపంచకప్ గెలుచుకున్న ఆసీస్ ప్లేయర్స్ పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నారు. అయితే డ్రెస్సింగ్ రూమ్‌లో మిచెల్ మార్ష్ ప్రపంచకప్ ట్రోఫీపై తన పాదాలను ఉంచిన ఫోటో వైరల్‌గా మారింది. ఒక చేతిలో బీర్ బాటిల్ పట్టుకుని.. రెండు పాదాలను ప్రపంచకప్ ట్రోఫీపై ఉంచిన ఫొటో తీవ్ర విమర్శలకు దారితీసింది. ముఖ్యంగా భారత ఫ్యాన్స్ మార్ష్ తీరును తప్పుబట్టారు. ఈ నేపథ్యంలోనే అలీఘర్?కు చెందిన పండిట్ కేశవ్ అనే ఆర్‌టీఐ కార్యకర్త.. మిచెల్ మార్ష్ మీద పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఢిల్లీ గేట్ పోలీస్ స్టేషన్‌లో మిచెల్ మార్ష్‌పై పండిట్ కేశవ్ లిఖిత పూర్వక ఫిర్యాదు చేశారు. మార్ష్ భారతీయ భావోద్వేగాలను కించపరిచారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రపంచకప్‌పై పాదాలు వేసి ప్రతిష్టాత్మకమైన ట్రోఫీని అవమానించడమే కాకుండా.. 140 కోట్ల మంది భారతీయుల గౌరవాన్ని కూడా కించపరిచారని కేశవ్ తన ఫిర్యాదులో ఆరోపించారు. మార్ష్ భారత్??లో ఆడకుండా, అలాగే టీమిండియాపై ఎక్కడా ఆడకుండా జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్ చేస్తూ.. కంప్లైంట్ కాపీని ప్రధాని మోడీ, క్రీడాశాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ కార్యాలయాలకు పంపించారు. కేశవ్ లిఖితపూర్వక ఫిర్యాదు చేయడంతో.. పోలీసులు మార్ష్ మీద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com